18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 24 జనవరి 2025 | పేజీలు 19

రాష్ట్ర భవిష్యత్ కోసం పరితపిస్తున్న

# నాయకుడు నారా లోకేష్..

**అతి తక్కువ కాలంలోనే యువతలో నారా లోకేష్ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు..**

**మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..**

**వెంకటాపురంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు..**

**ఆయన ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తారు.. సునీత, శ్రీరామ్..**

రామగిరి మేజర్ న్యూస్: అతి తక్కువ కాలంలోనే



ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువతలో ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

మిగతా 2లో




## నేడు పరిటాల రవీంద్ర వర్ధంతి..

**వందేళ్లైనా పరిటాల రవి పేరు వినిపిస్తూనే ఉంటుంది..**



**రవి మరణించి 20ఏళ్లైనా అభిమానులు.. నేటికీ గుండెల్లో పెట్టుకున్నారు..**

**పలువురు ప్రముఖుల రాక...**

**వర్ధంతి కోసం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు..**

**మూడు రాష్ట్రాల నుంచి తరలి రానున్న అభిమానులు..**

04






# రెండు రోజులు నీటి సరఫరా బంద్

## మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి వెల్లడి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజులపాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. పట్టణానికి తాగు నీటిని అందించే టి. వీరాపురం పంప్ హౌస్ వద్ద వాల్వ్ పగిలిపోయిందని, కరెంటు మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని పేర్కొన్నారు. దీంతో 24, 25 తేదీలలో పట్టణానికి నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు.

# నూతనోత్తేజంతో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## కాలవ భరత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు , యువనాయకుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో కణేకల్లు రోడ్డు లో ఉన్న పార్టీ కార్యాలయం నుండి బళ్ళారి రోడ్డు లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు టీడీపీ యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లక్ష్మీ బజార్ , పాతబస్టాండ్ , వినాయక సర్కిల్ , బళ్లారి బస్టాండ్ మీదుగా శాంతి నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. టీడీపీ నాయకులతో కలిసి కాలవ భరత్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాలవ భరత్ మాట్లాడుతూ కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి యువనేత ఆలోచనాసరళి ఎంతో దోహదం చేస్తుందనడంలో సందేహం లేదన్నారు. మనం కూడా యువనేత నారా లోకేష్ ఆజ్ఞ లను పాటించి, పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేద్దామని భరత్ పిలుపు నిచ్చారు. ఈ సంబరాల్లో టీడీపీ మండల కన్వీనర్ హనుమంతు, మాజీ కౌన్సిలర్ పొరాళు పురుషోత్తం, గుద్దుటి లోకేష్, బళేశంకర్ , తిప్పేస్వామి , కొండాపురం శ్రీనివాసులు , పైతోట అంజి , పైతోట శివ , వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఏపియుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప, తగ్గుపర్తి, రామసాగరం, గంగవరం, నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏపీ యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్‌బి 2025, గురువారం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాయకుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప పూర్వ విద్యార్థి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఏపీ యుటిఎఫ్ ఎస్ ఎస్ ఎస్ మోడల్ పేపర్ బుక్స్ ను ఉచితంగా అందించడం జరిగింది. అదేవిధంగా తగ్గుపర్తి పాఠశాలకు ఉప్పర శ్రీనివాసులు (ఉపాధ్యాయులు) రామ సాగరం పాఠశాలకు గోవర్ధన (ఉపాధ్యాయులు) నరసాపురం పాఠశాలకు అర్జున్ (ఉపాధ్యాయులు) గంగవరం పాఠశాలకు మహమ్మద్ రఫీ (ఉపాధ్యాయులు) యుటిఎఫ్ వారు ముద్రించిన ఎస్ ఎస్ సి మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పి. మల్లారెడ్డి , హరికృష్ణ, బెలుగుప్ప ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఓబుళపతి, ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఈఓ లు మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ మోడల్ పేపర్లు(బుక్స్) విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, అన్ని సబ్జెక్టులను ఒకే మోడల్ పేపర్ లో తీసుకొని రావడం ఎంతో ఆనందదాయకమని, విద్యార్థులకు సులభంగా చదువుకోవడానికి ఉపయోగపడతాయని, వీటిని ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## అడిషనల్ డైరెక్టర్ డా.ఎన్. రజనీకుమారి పిలుపు



**రాయదుర్గం,మేజర్ న్యూస్ :** పశువుల ఆరోగ్య రీత్యా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని, పశువైద్య శిబిరాల ప్రత్యేక అధికారి, అడిషనల్ డైరెక్టర్ డా.ఎన్. రజనీకుమారి పాడి రైతులకు పిలుపు నిచ్చారు. రాయదుర్గం మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామము, గుమ్మఘట్ట మండల పరిధిలోని నేత్రపల్లి, రంగచేడు గ్రామాల్లో నిర్వహించిన పశువైద్య శిబిరాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్య శిబిరంలో ఆవులకు, ఎద్దులకు, గేదెలకు, దూడలకు, గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందు త్రాపించి నట్టల నివారణ ఉపయోగాలను రైతులకు వివరించారు. పాడి రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, గడ్డి పెంపక క్షేత్రాల సాగు, లింగ నిర్ధారణ వీర్యము, పశు బీమా పథకం, గోకులాలు, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ గురించి వివరించారు. పాడి రైతులు, గొర్రెల కాపర్లు అందరూ కూడా పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . తదుపరి నేత్రపల్లి పశువైద్యశాలను సందర్శించి కొత్త భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలను పంపాలని డాక్టర్ పి. నవీన్ కుమార్ ను ఆదేశించారు. అలాగే రాయదుర్గం పశువైద్యశాలను తనిఖీ చేశారు. పశు వైద్యశాల పైకప్పు పూర్తిగా తుప్పు పట్టి పెచ్చులూడి నీరు కారుతోందని, పైకప్పు నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని డాక్టర్ డి సూర్యనారాయణ రెడ్డి కోరారు. అంతేకాకుండా 1962 వెటర్నరీ అంబులెన్స్ మరియు పశు వ్యాధి నిర్ధారణ విభాగం సిఎడిడి ఎల్ గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి పి వెంకటస్వామి, ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి వెంకటేష్, ఏడీడీఎల్ డాక్టర్ ఎన్ రామచంద్ర, రాయదుర్గం ఏడీ డాక్టర్ నాగలింగేశ్వర రెడ్డి, ఏడీ డా.ఉపేంద్ర, రాయదుర్గం మరియు గుమ్మఘట్ట, రాయదుర్గం పశు వైద్యాధికారి డాక్టర్ డి సూర్యనారాయణ రెడ్డి గుమ్మఘట్ట పశు వైద్యాధికారి డాక్టర్ పి నవీన్ కుమార్, 1962 అంబులెన్స్ డా.హేమలత, మధు, సిఏడిడిఎల్ సిబ్బంది, ఏహెచ్ఏ లు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల బాధలు వర్ణనాతీతం

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేస్తున్న సిహెచ్ఓల పరిస్థితి దయనీయం

**సరైన జాబ్ చార్ట్ లేక అవస్థలు**

**కంటిన్జెంట్ సిబ్బంది లేక అవస్థలు**

**ప్రైవేటు బిల్డింగ్లలో నిర్వహిస్తున్న వాటికి నెలసరి అద్దెలు కరెంటు బిల్లులు అందని వైనం**

**నిబంధనల ప్రకారం పిహెచ్సి లకు పంపకూడదు**

**ఇస్తానుసారంగా విధులు కేటాయించి ఇబ్బందులు**




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అత్యంత అధిక విద్య అర్హత కలిగిన వారిని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గా నియమించారు. పేరుకు మాత్రమే వారు హెల్త్ ఆఫీసర్లు తప్ప వారికి అందాల్సిన కనీస విధానాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత ఆరేళ్ల కాలం నుంచి వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి. కనీసం వారికి అందించాల్సిన మౌలిక వసతి అయిన జాబ్ చార్ట్ ను కూడా అందించకుండా ప్రభుత్వాలు వారి వెట్టి చాకిరీగా వారితో విధులను నిర్వహించుకుంటున్నారు. ఇష్టానుసారంగా వారిని నిబంధనలకు విరుద్ధంగా పీహెచ్సీలలో సిబ్బందిగా వారిని వినియోగించి తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారు. కనీసం ఆయా ప్రాంతాలలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల పేరుతో వాటిని ఏర్పాటు చేశారు. వాటి పూర్తి బాధ్యతలను సిహెచ్ఓలకు అప్పగించారు. కానీ అక్కడ ఇతర సిబ్బందిని కేటాయించకుండా మొత్తం భారం వారిపైనే వేశారు. ఆయా కేంద్రాలకు సంబంధించి స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు రాకపోయినా వారి విధులు కూడా వీరినే నిర్వహించేలా తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా వాటికి సంబంధించిన మందులను అందించడం డేటాను అప్లోడ్ చేయడం వంటి అనేక అంశాలను వీరిపై భారంగా మోపారు. దీంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### జాబ్ చాట్ లేకుండా విధులు

ప్రతి ఉద్యోగికి తాము నిర్వహిస్తున్న విధులకు సంబంధించిన జాబ్ చార్ట్ నిర్వహించాలి. కానీ ఎలాంటి జాబ్ చాట్ లేకుండా కేవలం విధులపై విధులు కేటాయిస్తూ వీరిని తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారు. ఎలాంటి అవసరం ఉన్నా లేకపోయినా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు సంబంధించిన సిహెచ్ఓ లనే వాడుకుంటూ వారిని ఇష్టమొచ్చినట్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత ఆరేళ్ల కాలంలో ఇప్పటివరకు వీరికి ఎలాంటి జాబ్ చాట్ ఏర్పాటు చేయకపోవడం దారుణమైన స్థితి అంటూ వారు వాపోతున్నారు. వీటి ఏర్పాటు సమయంలో నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో 105 రకాల మందులు 14 రకాల పరీక్షలు అదేవిధంగా అత్యవసర సేవలను అందించడానికి నిత్యం అందుబాటులో ఉంటూ గత ఆరేళ్ల కాలంగా గ్రామీణ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా వీరు విధులు నిర్వహిస్తున్నారు. కానీ గత ఆరేళ్ల కాలం నుంచి వారి పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారింది. కనీసం వారికి పీఎఫ్ డిడక్షన్, పిఆర్సి లో కూడా వారిని చేర్చకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది.

పది నెలలుగా అనేక అంశాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. అదేవిధంగా ఆయా ప్రాంతాలలో ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వారి భవనాలలో వాటిని నిర్వహిస్తున్నారు. వాటికి సంబంధించి అద్దె బకాయిలను, అదేవిధంగా కరెంటు బిల్లులను సైతం చెల్లించకుండా వాటిని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లే తమ జీత భత్యాల నుంచి చెల్లిస్తున్నారు. నెలల తరబడి ఏళ్ల తరబడి వారికి బిల్లులు చెల్లించకపోవడంతో వాటి భారం తాము మోయలేమని తీవ్ర అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ఆయా కేంద్రాలకు సంబంధించి ఇతర సిబ్బందిని అటెండర్లను నియమించకపోవడంతో ఉన్నతమైన చదువులు చదివినప్పటికీ తాము ఆయా కేంద్రాలకు తామే వర్కర్లుగా మారామని తీవ్ర ఆవేదనను చెందుతున్నారు. వైద్యుడి తర్వాత తరువాతి స్థానంలో ఉండాల్సిన వీరు కేంద్రాలలో పడిన చెత్తను ఊడ్చే పనిని చేస్తున్నామంటూ తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కేంద్రాల నిర్వహణకు సంబంధించి సంబంధిత సిబ్బంది లేకపోతే విధులు ఎలా నిర్వహిస్తామంటూ ప్రశ్నిస్తున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా విధులు

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను ఆయా కేంద్రాలకు మాత్రమే వినియోగించాలని ప్రభుత్వం ఆనాడు నిబంధనలను విధించింది. కానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వాటిని తుంగలోకి తొక్కుతూ వారిని పిహెచ్సి లకు కేటాయించి వారు చేసే పనిని వీరిపై బలవంతంగా రుద్దుతున్నారని తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు ఆయా కేంద్రాలలో నిర్వహించే నర్సింగ్ సిబ్బంది ఆశా వర్కర్ల విధులను కూడా తామే చేయాల్సి వస్తుందని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు పిఎఫ్ డిడక్షన్ చేసి అదే విధంగా వారికి ప్రత్యేకంగా జాబ్ చార్ట్ ఏర్పాటు చేసి అదే విధంగా వారు చేస్తున్న విధులకు అనుగుణంగా ఇతర సిబ్బందిని కేటాయించాలని కోరుతున్నారు. ఆరేళ్ల సర్వీసును పూర్తి చేసుకున్న వారికి రెగ్యులర్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియాను చెల్లించి వారి కుటుంబాలకు అండగా నిలవాలని కోరుతున్నారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసం పరితపిస్తున్న నాయకుడు నారా లోకేష్..

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో నారా లోకేష్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పరిటాల రవి 20వ వర్ధంతి ఏర్పాట్లలో ఉన్న సునీత, శ్రీరామ్ అక్కడే కార్యకర్తలు, నాయకులతో కలసి వేడుకల్ని నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తల కు అందజేశారు. యువ నాయకుడు నారా లోకేష్ కు హ్యాపీ బర్త్ డే అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ నారా లోకేష్ ఎన్టీఆర్ మనవడు, చంద్రబాబు కుమారుడిగా కాకుండా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన పార్టీలో అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ.. వారి సంక్షేమం కోసం కూడా ఆలోచిస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదులో దేశంలోనే అగ్రగామిగా పార్టీని నిలిపారంటే ఆయన సత్తా ఏంటో అర్థమవుతుందన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చే దిశగా శ్రమిస్తున్నారని సునీత, శ్రీరామ్ అన్నారు. భవిష్యత్ లో ఆయన రాష్ట్రానికి దిక్సూచిగా ఉంటారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు , ,బిసి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్,ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, గుర్రం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు

**- విద్యార్థులే రేపటి తరానికి భవిష్యత్తు .. - రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ - ఉచితంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథి రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, పాఠశాల హెచ్ఎం. నాగేంద్రప్ప, జనసేన పార్టీ యువ నాయకులు రాయల్ రంగ, ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి పి లావణ్య పాల్గొని మొదటగా ఈ కార్యక్రమంలో భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ, సుభాష్ చంద్రబోస్ జయంతి, కవి డాక్టర్ అమర్ అలీషా వర్ధంతుల సందర్భంగా వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి సిఐ మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం ఎందుకంటే మన భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది వీరుల త్యాగాల పోరాటాల ఫలితం ఈ స్వతంత్ర భారత దేశం, విద్యార్థులు భావి భవిష్యత్తు యువత ఏ దేశంలో అయితే సమాజంలో జరిగే అనేక ప్రజా సమస్యల పై కలం గళం బలంగా వినిపిస్తే ఆ దేశం బానిస సంకెళ్ల నుంచి విముక్తి చెందుతుందన్నారు. ఇదే కోవలో సుభాష్ చంద్రబోస్... అప్పటి యువతలో స్వాతంత్ర కాంక్షను బలమైన యువత గుండెల్లో స్ఫూర్తిని నింపాడని, ఎప్పుడైతే మనం ప్రశ్నించడం ఆపేస్తామో అప్పుడే మనం మరణించినట్లే. స్వతంత్రం కోసం రక్తం



చిందించండి అప్పుడు మనకు స్వతంత్రం వస్తుందని ఆనాడు చెప్పాడన్నారు. లీడర్షిప్ విద్యార్థి దశ నుంచే రావాలని చదువుతోపాటు సమాజసేవ పొరుగు వారికి సహాయ పడాలని తమ తల్లిదండ్రులను గురువులను గౌరవించడం, కష్టనష్టాలని ఓర్చుకొని మీరు రాసే పరీక్షల్లో ఎలాగైతే విజయం సాధిస్తారో భవిష్యత్తులో జీవితమనే పరీక్షలో కూడా రాణించి కష్టాలను నష్టాలను ఒడిదుడుకులను ఎదిరించే శక్తి విద్యార్థి దశ నుంచే ఏర్పరచుకొని ఉత్తమ పౌరులుగా రూపొందాలని రాబోయే జరిగే పబ్లిక్ పరీక్షల్లో అందరూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని పేర్కొన్నారు. అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కసాపురం బలిజ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, గుంతకల్ నియోజకవర్గం కాపునాడు అధ్యక్షురాలు ఉమాదేవి, జనసేన నాయకులు పాపిరెడ్డి ఉదయ్, వంశీ మోహన్ అశోక్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోయ సుధ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాం :ఎంపీపీ పవిత్ర



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అందరి సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తామని ఎంపీపీ ఏం. పవిత్ర అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పవిత్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తమ గ్రామంలో ఉండే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అధికారులు స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.దాస నాయక్ తెలిపారు. అనంతరం హీరేహాళ్ లో ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తు పనులకు ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి ఎంపీపీ పవిత్రకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ నాగేశ్వరరావు, ఈఓఆర్డి యోగానంద, పరిపాలన అధికారి బలరాం రావు, ఆర్డబ్ల్యూఎస్ జె ఈఈ ధనుంజయ, మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, చెర్లోపల్లి ఎంపిటిసి మొండి మల్లికార్జున, వైసీపీ మాజీ మండల కన్వీనర్ వన్నూరు స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే

**సర్వేలో పాల్గొన్న హీరేహాళ్ వైద్య అధికారి గుణపాటి శ్రావణ్ కుమార్**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హీరేహాళ్ లో ఇంటింటా లెప్రసీ సర్వే(కూష్టి వ్యాధి) సర్వే గురువారం నిర్వహించారు. హీరేహాళ్ వైద్య అధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించడం జరిగినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించి వాళ్లకు కావాల్సినటు వంటి వైద్యం అందించడానికి ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ నీలకంఠ, సిబ్బంది జవహరి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అన్నదాతలు ఉద్యానవన పంటల సాగుపై అవగాహనతోనే అధిక దిగుబడులు సాధ్యం

**పంటలు నాణ్యమైన నారు, పంటల సాగుపై, యువతకు శిక్షణ**

**కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఈ చంద్రాయుడు**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఉద్యావనంపై అవగాహన కలిగినప్పుడే కూలి రైతు సైతం ఆర్థికంగా బలపడేలా రైతు యజమానిగా మారడానికి సాధ్యమని అధికారులు పేర్కొన్నారు. అన్నదాతలు ఉద్యాన వన పంటల పైన , నాణ్యమైన నారు వంటలు సాగు పైన గతంలో రైతులు అవగాహన రాహిత్యం వల్ల తీవ్రంగా నష్టపోయేవారని, తద్వారా ఉద్యాన పంటలపై ప్రస్తుతం అన్నదాతలు పంట సాగుపై అవగాహన కలిపినప్పుడే అధిక దిగుబడి సాధించడం సాధ్యమని, ఆదిశగా రైతుల ముందుకు పయనించాలని, గురు వారం కళ్యాణదుర్గంలోని ఉద్యాన పంటలు నారు మొక్కలు ఉత్పత్తి మార్కెటింగ్ గ్రామీణ యువతకు శిక్షణ కార్యక్రమం రెండవ రోజు చేపట్టారు. ఈ క్రమంలోని ఈ శిక్షణ ఆరు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం డ్వామ ఏపిడి రామష్ నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం సామ్మెట్, ఏపీ మేనేజర్ ఆత్మ వారి సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ యువత ఉద్యాన పనం పంటలతో నారు



పెంపకం మరియు పండ్ల తోటలు మొక్కలు పెంపకం విధానం గురించి నేర్చుకోవడం ద్వారా పొందే లబ్ధి గురించి నిశితంగా వివరించి యువతకు అవగాహన కల్పించాలా చైతన్యపరిచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అవగాహన పెంచుకుంటే ఆర్థిక అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల ఎకరాలలో హార్టికల్చర్ పంట సాగులో భాగంగా పూల మొక్కలు పండ్ల చెట్లు పెంచారని గుర్తు చేశారు. కృషి విజ్ఞాన అధికారి చెంద్రరాయుడు మాట్లాడుతూ. ఉద్యాన పంటలతో నాణ్యమైన ఆరోగ్యవంతమైన నారు పెంపకం, ఉద్యానవన పంటల్లో నర్సరీ ప్రాముఖ్యత గురించి నిశితంగా వివరించారు. ఉద్యాన వన శాస్త్రవేత్త యుగంధర్ మాట్లాడుతూ. ఉద్యాన వన పంటలు ఆరోగ్యమైన నారు పెంపకంలో ఉత్పత్తి మార్కెటింగ్ శిక్షణ కార్యక్రమం వల్ల గ్రామీణ యువతకు కలిగే ఉపయోగాలు, భవిష్యత్తులో వారు స్వతంత్రంగా నర్సరీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వివిధ గ్రామాల నుంచి యువకులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త మృతికి సిఐటియూ నివాళి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త దుర్గమ్మ రాత్రి మృతి చందిన విషయం తెలుకున్న సిఐటియూ నాయకులు చిన్నంపల్లిలో దుర్గమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న దుర్గమ్మ మృతి చెందడం చాలా భాదకరం, ప్రభుత్వం వారి కుటుంబం ఒకరికి ఉద్యోగం కల్పించి ప్రభుత్వం అన్నివాదాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాధవ, సిఐటియూ నాయకులు రంగనాథ్, ఆశ యూనియన్ నాయకులు సరోజమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** తాత పట్టుదల నాన్న రాజకీయ చతురత కలగలిపి యువగళం పాదయాత్రతో రాక్షసి రాజ్యం పారద్రోలి ప్రజల మన్ననలతో తెలుగు దేశం పార్టీ గెలుపు కృషి చేసిన తండ్రికి తగ్గ తనయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనం గా జరిగాయి. గుంతకల్లు నియో జకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ సూచనలతో గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా రమేష్ ప్రతాప్ అధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ప్రజల అభిమానం పొందడంతో పార్టీని ఆధికారంలోకి తీసుకువచ్చారన్నారు. కార్యకర్తలు సంక్షేమ నిధి ప్రవేశపెట్టిన మేదటి నారకుడు నారా లోకేష్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ సోమశేఖర్, కోనంకి కృష్ణ రామకృష్ణ, చిరంజీవితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డిని, యువ నాయకుడు మంజునాధ్ రెడ్డిలను కలిసిన నూతన అధ్యక్షులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ కార్యాలయం నుంచి గుంతకల్లు నియోజక వర్గం వైఎస్ఆర్సీపీ అనుబంధ 27 విభాగాల అధ్యక్షులుగా నియమితులైన పేర్లను విడుదల చేయటం జరిగింది. ఇందులో భాగంగా నూతనంగా ఎన్నికైన గుంతకల్లు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, ఎస్టీ సేల్ అధ్యక్షుడు కోనకోండ్ల అంజి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్క నరప్పలు వైఎస్సార్సిపి జిల్లా అధ్యక్షులు నైరుతి రెడ్డిని మరియు యువ నాయకులు మంజునాథ్ రెడ్డిలను కలిసి పుష్పా గుచ్చలు ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షులు గా నియమితులైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, ఎస్టీసేల్, విద్యార్థి విభాగల అధ్యక్షులుగా నియమించిన వైఎస్సార్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి, గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వై వెంకటరామిరెడ్డికి గుంతకల్లు నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదములు తెలపడం జరిగింది.

## ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

**- గుంతకల్లు ఎంవీఐ నీలం వెంకటరాజాబాబు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజబాబు తెలియజేశారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా ఆయన గుంతకల్లు పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రయాణ సమయంలో ఆటో డ్రైవర్లు కెపాసిటీకి మించి ప్యాసింజర్లను ఎక్కించుకొని వెళ్లరాదు. ప్రయాణ సమయంలో మద్యం సేవించడం డ్రైవింగ్ చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలకు ఇన్సూరెన్స్ లేకుంటే ఎక్కడైనా పొరపాటుగా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా వర్తించదు. వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంటే ప్రమాదం జరిగిన సమయంలో వాహనాలు డ్యామేజ్ అయిన వాహనాలకు, ప్రమాదలో గాయాలైన వారికి చికిత్సలు చేయించుకోవడా నికి ప్రమాద బీమా వచ్చే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, అతివేగంగా వాహనం నడిపిన మద్యం సేవించిన వారిపై నేరముగా పరిగణించి వారికి ఫైన్లు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పట్టణాలలో ఆటోలు ప్రయాణం చేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**క్షేత్రస్థాయిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు- గొర్రె పిల్లలకు నట్టల మందు పంపిణీ**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక మరియు రామ సాగరం గ్రామాల్లో గురువారం పశు వైద్య సిబ్బంది ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పశువైద్య శిబిరంలో భాగంగా గొర్రెల మందలను, పశువులను పరిశీలించి వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగానట్టల మందులు ఇవ్వడం జరిగింది. గురువారం రెండు గ్రామాల్లో కలిపి సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-104, చికిత్స చేసిన గుడ్డుమూత పశువుల సంఖ్య-27, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-4, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-29, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద



పశువుల సంఖ్య-1581 దూడల సంఖ్య-62, గొర్రెలు మరియు మేకల సంఖ్య-946, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-206, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-162. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్ మరియు స్రవంతి, పశు వైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు తదితరులు హాజరయ్యారు.

### నార్పల ప్రధాన రహదారిలోని

# గుంతలు పూడ్చివేత



**నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందన**

**నార్పల,మేజర్ న్యూస్ :** అదమరిస్తే అంతే సంగతులు,గుంతల మయంగా ప్రధాన రహదారులు, నార్పల ప్రధాన రహదారిలోని గుంతలను పూడ్చాలని నేటి దినపత్రిక సూర్య లో ఒక కథనం వెలువరించడం జరిగింది.వివరాల్లోకి వస్తే అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రం నుంచి నాయనపల్లి క్రాస్ వరకు ప్రధాన రెండు వరుసల రహదారి గుంతల మయంగా మారిందని కథనం వెలువరించడం జరిగింది. ఈ ప్రధాన రహదారి నార్పల,బత్తలపల్లి, ధర్మవరం,అనంతపురం, తాడిపత్రి ముఖ్య పట్టణాలకు ప్రధాన రహదారిగా ఉంది.ఈ రహదారి గుంతలు పడి ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించాలని మేజర్ న్యూస్ వెలువరించడం జరిగింది.దీనికి స్పందించిన ప్రభుత్వం మరియు అధికారులు,ప్రజాప్రతినిధులు వెనువెంటనే ప్రధాన రహదారిలోని గుంతలను తారు వేసి పూడ్చి వేయడం జరిగింది.దీంతో నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యానికి,బియం అండ్ బ్యూరో మరియు పత్రిక విలేకరులకు నార్పల మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కళ్యాణదుర్గంలో రక్తదాన శిబిరం

**- 391 యూనిట్ల అందజేత - ఎమ్మెల్యే సురేంద్రబాబు నేతృత్వంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు - హాజరైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి విభాగం సిబ్బంది**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమ్మిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 391 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తదాన నిధి కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున ఆపదలో ఉన్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా ప్రతి కార్యక్రమంలో ఇలాంటి సేవా దృక్పథాన్ని భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి విభాగం టెక్నీషియన్ మురళి, స్టాఫ్ నర్స్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గవి మఠం ప్రాంగణంలో పరిశుభ్రత చర్యలు

**- గవి మఠం సహాయ కమిషనర్ రాణి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గవి మఠం ప్రాంగణంలో పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ రాణి తెలిపారు. గురువారం పట్టణం లోని స్థానిక గవి మఠం ప్రాంగణంలో సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టారు. సహాయ కమిషనర్ మాట్లాడుతూ రానున్న మార్చి నెలలో గవి మఠం బ్రహ్మోత్సవాలు జరుగు తున్న నేపథ్యంలో ప్రాంగణంలో పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, కొంప చెట్లను తొలగించారు. అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిగా తరలివచ్చే భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, వెంకటేశులు, రఘు, కరిబసీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరిటాల రవీంద్ర వర్ధంతి..

**వందేళ్లైనా పరిటాల రవి పేరు వినిపిస్తూనే ఉంటుంది..**

**రవి మరణించి 20ఏళ్లైనా అభిమానులు.. నేటికీ గుండెల్లో పెట్టుకున్నారు..**

**పలువురు ప్రముఖుల రాక...**

**వర్ధంతి కోసం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు..**

**మూడు రాష్ట్రాల నుంచి తరలి రానున్న అభిమానులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** వందేళ్లైనా పరిటాల రవి అనే పేరు ఈ ప్రాంతంలో ప్రతి ధ్వనిస్తూనే ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం రోజు జరిగే రవి 20వ వర్ధంతికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. గురువారం వర్ధంతికి సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి అభిమానులు తరలి రానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఎంత మంది వచ్చినా అందరికీ భోజనం అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభిమానులు, కార్యకర్తలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో భద్రత, వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు పరిటాల ఘాట్ ను వివిధ రకాల పూలతో అందంగా మార్చేశారు. నిమ్మలకుంట కళాకారుల చేత తోలు బొమ్మలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. పరిటాల సునీతతో పాటు శ్రీరామ్ ఏర్పాట్లను చూశారు. పరిటాల సునీత, శ్రీరామ్ తో పాటు పరిటాల రవి కోడళ్లు పరిటాల జ్ఞాన, పరిటాల తేజశ్వి లు వంటల్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పొయ్యిల వద్ద పూజలు చేసి.. వంటకాల తయారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ జనవరి మాసం ప్రారంభమైందంటే.. మా మనసు ఏదో వెలితిగా ఉంటుందన్నారు. సంక్రాంతి పండుగ రోజు పరిటాల రవి ఎంతో బాగా జరిపే వారని.. పిల్లలందరితో సరదాగా ఉండేవారన్నారు. సరిగ్గా వారం రోజుల తర్వాతే ఆయన హత్యకు గురి కావడాన్ని తాము ఇప్పటికీ మరచిపోలేకపోతున్నామన్నారు. అందుకే ఈనెలంతా మాకు ఒక వేదన ఉంటుందన్నారు. కానీ ఇంత మంది అభిమానులు తరలి వచ్చి రవి చేసిన మంచి కార్యక్రమాలు చెబుతుంటే కాస్త సంతోషంగా ఉంటుందన్నారు. ఆయన మాపై పెద్ద బాధ్యతలు పెట్టారని.. వాటిని నెరవేర్చే దిశగా చివరి వరకు పని చేస్తామన్నారు. ఎన్టీఆర్, పరిటాల రవి వంటి వారు బ్రతికినన్ని రోజులు ప్రజల కోసమే కష్టపడ్డారని.. అలాంటి వ్యక్తులను మరో వందేళ్లు అయినా మరువలేరన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి ఏటా కంటే ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా అభిమానులు తరలివచ్చే అవకాశం ఉందని.. వారు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ధర్మవరం మండలం నిమ్మలకుంట తోలుబొమ్మలాట, తెలంగాణ జానపద గేయాలు వంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆయన భౌతికంగా లేరన్న బాధ నేటికీ చాలా బలంగా ఉందన్నారు. పరిటాల రవి లేనప్పటికీ ఆయన అశయాలు, సిద్ధాంతాలు ఇంకా మాతోనే ఉన్నాయన్నారు. తాము చివరి వరకు వాటి కోసమే పని చేస్తామన్నారు. వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా రావాలని.. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

# బాలాజీ బడా ప్లాన్...

**బదిలీ వేటును వరంగా మార్చుకునే ప్రయత్నం..**

**పైరవీలతో పై అధికారులను లోబర్చుకునే కుటిల పన్నాగం..**

**కార్పొరేట్ కార్యాలయంలో మకాం వేయాలని ముమ్మర యత్నం..**

**ప్రలోభాలకు అధికారులు లొంగుతారా.. అవినీతి ఎస్ ఏ ఓ కు చెక్ పెడతారా..?**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** తన ఉద్యోగ ప్రస్థానం నుండి ఎన్నో అవినీతి ఆరో పణలు ఎదుర్కొన్న అనంతపురం ప్రస్తుత సీనియర్ గణాంకాల అధికారి బాలాజీ తనపై జరిగిన ఆకస్మిక బదిలీ వేటును వరంగా మార్చుకునేందుకు బడా ప్రయత్నమే చేస్తున్నారు. గతంలో తనపై జరిగిన విచారణ నేపథ్యంలో ఎలాగైతే ప్రలోభాలకు గురిచేసి ఉన్నతాధికారుల చర్యలకు గురికాకుండా బయటపడ్డారో తిరిగి అదే విధంగా లాబీయింగ్ చేసేందుకు ఇప్పటికే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతపురం సర్కిల్ కార్యాలయంలో గత రెండు దశాబ్దాలుగా పాగా వేసిన ఈ అధికారి ఎన్నో తీవ్రమైన అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఎదుర్కొంటున్నారు. ఈయన ఎక్కడ విధులు నిర్వహించిన వివాద స్పదమే. ముఖ్యంగా కిందిస్థాయి అధికారులు సిబ్బందిని వేధింపులకు గురిచేస్తూ వారి మనో వేదనకు కారణమయ్యారని.. అలాంటి అధికారి అనంతపురం సర్కిల్ నుండి బదిలీపై వెళ్తున్నాడు అన్న వార్త ద్వారా ఎంతో సంబర పడ్డ అధికారులు సిబ్బంది ఇప్పుడు ఆయన చేస్తున్న ప్రయత్నాలను చూసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పైరవీలు చేయడంలో.. ప్రలోభాలు పెట్టడంలో బాలాజీ ది అందవేసిన చేయిగా చెప్పుకునే విద్యుత్ శాఖ వర్గాలు ఇప్పుడు అతని అతి తెలివితేటలు చూసి మరోసారి కంగారు పడుతున్నాయి. అనంతపురం సర్కిల్ కార్యాలయంలో ఉండగానే ఎన్నో విధాలుగా వేధింపులకు పాల్పడిన ఆయన ఇక తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో తిష్ట వేస్తే తమ దుస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పై స్థాయి అధికారులను వివిధ రూపాల్లో ప్రోలోభాలకు గురి చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. క్యాస్ట్ ఫీలింగ్ తో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను వివక్షతకు గురి చేసే బాలాజీ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో అడుగుపెడితే ఇక తప్ప పరిస్థితి ఏమిటని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే.. బాలాజీ పైరవీలకు అధికారులు లొంగుతారా.. లేక అతనిని తిరుపతి కార్పొరేట్ కార్యాలయ గడప తొక్కకుండా చెక్ పెడతారా.. విద్యుత్ శాఖ ఉత్తరవులే స్పష్టం చేయాల్సి ఉంది.

# గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి



**- ప్రతిరోజు గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలి**

**-ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఊరు చింతల, తలారి చెరువు, సజ్జలదిన్నె గ్రామాల్లో గురువారం అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలను ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన అధికారులతో ప్రజారోగ్య రీత్యా దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కోసం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి రోజు పారిశుద్ధంపై దృష్టి సారించడానికి అధికారుల పర్యవేక్షణ ఎంతో అవసరమని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామసభల్లో పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ , ఈఓఆర్డి వెంకటేశ్వర్లు, డిఈ రాజగోపాల్ రెడ్డి, ఏఈ ప్రసాద్ రెడ్డి, మరియు సచివాలయ అధికారులు, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ విషయమై సచివాలయానికి తాళం వేసి నిరసన

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కింద మంజూరైనటువంటి ట్రాక్టర్ ప్రజా అవస రాలకు కాకుండా కొందరు సొంత పనులకు ఉపయోగించుకుంటున్నారని, గత నెల రోజులుగా పంచాయతీ సెక్రటరీ కి విన్నవించినా ఫలితం లేకపోవడంతో గురువారం గ్రామస్తులు సచివాలయ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం స్వచ్ఛ సంకల్పం కింద ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్ ను కొందరు సొంత పనులకు కాకుండా ప్రజా అవసరాలకు ఉపయోగించాలని నిరసన తెలపడంతో ఎట్టికేలకు అధికారులు ట్రాక్టర్ ఇంజన్ తీసుకు రావడం జరిగింది. ఇంకా ట్రాక్టర్ ట్రాలీ తేవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## – భవిష్యత్ తరాల నాయకుడు నారా లోకేష్... టీడిపి



హిందూపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్య శాఖ మంత్రి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శిగా నారా లోకేష్ పార్టీ పటిష్టత కోసం పనిచేశారని కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి వహించి వారికోసం పార్టీ పదవులు ,నామినేట్ పదవులు ఇచ్చి న్యాయం చేస్తున్నారని, దేశంలోనే ఏ పార్టీకి లేని విధంగా కోటి సభ్యత్వాలు చేయడంలో అయన సఫలి కృతులు అయ్యారని వారు పేర్కొన్నారు. యువ గళం పాదయాత్ర ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఒక చైతన్యం నింపిందని పార్టీ అధికారం లోకి రావడానికి యువ గళం కూడా ఒక కారణం అయిందని భవిష్యత్ తరాల నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గత కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవన హళ్లి ఆనంద్, జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మహిళ నాయకురాలు రామాంజనమ్మ, చెన్నమ్మ ,అంజలి, పట్టణ అధ్యక్షులు డి.ఇ.రమేష్, మండల అధ్యక్షుడు అశ్వత్ రెడ్డి, అమర్నాథ్, భాస్కర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## – అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో అన్న క్యాంటీన్ వద్ద ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు ప్రజల నడుమ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొమ్మినేని గంగయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోపురి శెట్టి చంద్ర శేఖర్, రాజేంద్ర నాయుడు, కౌన్సిలర్ సావిత్రమ్మ,మహిళా నాయకులు పీట్ల రమణమ్మ, గంగ రత్నమ్మ, ఉమాదేవి, గణేష్ నాయుడు, పుల్లయ్య, ముద్దం శెట్టి శివ శంకర్, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు జే.ఎస్. మన్సూర్, చింతా రమణ, బుశెట్టి మహీంద్ర, టీఎన్ఎస్ఎఫ్ సల్మాన్ ఖాన్, అప్పు, తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

## – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలో అన్ని మతాల స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్య త ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు.నగరంలోని హెచ్ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న స్మశానవాటికలో లైట్లు ఏర్పాటు, శుభ్రత పనులను గురువారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ స్మశాన వాటికలో సమస్యలపై స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని,శుభ్రతతో పాటు 25 లైట్లు ఏర్పాటు చేశామని త్వరలోనే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందనన్నారు జేయన్టీయూ రోడ్ లో ఉన్న హిందూ స్మశానంలో తషణమే లైట్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మేయర్ వెంట కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,రహంతుల్లా, ఇషాక్, ఈఈ రాధాకృష్ణ, డిఈ ద్రాక్షాయని,ఏఈ సాయినాథ్ బాబు, ఉమా మహేశ్వరి,వైసీపీ నాయకులు హుస్సేన్ పీరా, కాకర్ల శీనాతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ మారెమ్మ జాతర ఉత్సవాలకు వైసిపి ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డిలకు ఆహ్వానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఈ నెల 24వ తేదీ నుండీ 28వ తేదీ వరకూ రూరల్ మండలం తూమాకుంట గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగు శ్రీ మారెమ్మ జాతర ఉత్సవాలకు పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి లను ఉత్సవ కార్యక్రమానికి తూముకుంట దేవరాజ్, రామంజి, పెద్ద తిమ్మయ్య లు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, హయత్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

- నగర శివారులోని నారాయణ కళాశాలలో ఘటన..
- తరగతి జరుగుతుండగా బయటికి వచ్చి మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి
- ఫీజు వేధింపులే కారణమంటూ వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగర శివారులోని సోములదొడ్డి జాతీయ రహదారిపై ఉన్న నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని బత్తలపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన చరణ్ (17) అనే విద్యార్థి మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. సంక్రాంతి సెలవుల కోసం గ్రామానికి వెళ్లిన అతను గురువారం ఉదయమే కళాశాలకు వచ్చినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. అయితే కళాశాలకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలకు సంబంధించి వేధింపుల కారణంగానే అతను తీవ్ర మనస్థాపం చెంది కళాశాల లోని మూడవ అంతస్తు తరగతి గది సమీపం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తోటి విద్యార్థులు పోలీసులు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో మృతి చెందిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

### విద్యార్థి సంఘాల ఆందోళన

ఇటీవల కాలంలో అధిక ఫీజుల నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విద్యార్థి సంఘాల నేతృత్వంలో అనేక నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అధికార యంత్రాంగం కనీసం వాటి పై చర్యలు తీసుకోకుండా ఇష్టాను సారంగా వ్యవహరించడంతో ఇటీవల కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని దీంతో గురువారం మధ్యాహ్నం నారాయణ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక ఫీజుల నేపథ్యంలో ఫీజులు కట్టమని తీవ్ర వత్తిడికి గురిచేసిన నేపథ్యంలోనే విద్యార్థి పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఈ సంఘటనకు సంబంధించి నారాయణ కళాశాల యాజమాన్యమే కారణమంటూ తీవ్ర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల కాలంలో ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వాటి నివారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేస్తూ నిరసనను చేపట్టారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ బాలాజీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా ఏ వీరభద్రప్ప మాట్లాడుతూ సమాజంలో కొంతమంది మత్తు పదార్థాలను యదేచ్ఛగా వాడుతుండడం వలన జీవితాలు పాడవుతున్నాయని మత్తు పదార్థాలను నిషేధించడం వలన జీవితాలు బంగారమయంగా మార్చుకోవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ బాల్యం-విద్యాభ్యాసం గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ఈ విషయముగా టూ టౌన్ ఎస్సై బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ప్రమాదకరమైన మత్తు పానీయాలను ఉపయోగించకూడదని విద్యార్థులకు సూచించారు. రోటరీ క్లబ్ మహిళా విభాగం విద్య మాట్లాడుతూ మత్తు పదార్థాలలో భాగంగా మొబైల్ కూడా ఒక ముఖ్యమైన మత్తు పదార్థంగా తయారైందని వాటిని కూడా పరిమితిగా ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.ఎస్ పి.ఓ లు ప్రియాంక, శ్వేత, సుప్రియ ఇతర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు సమావేశం నిర్వహించారు. రానున్న జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజున చేపట్టే పలు కార్యక్రమాల గురించి బిఎల్ఓ లకు తగు సూచనలు సలహాలు అందజేశారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా నూతనంగా ఓటర్ జాబితాలో చేర్చబడిన పేర్లను ప్రదర్శించడం జరుగుతుందని, ఆ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించి ఘనంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి బూత్ లెవెల్ ఆఫీసర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నూతన తరగతి గదుల ప్రారంభోత్సవం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి వేములపాడు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల యందు గురువారం నూతన తరగతి గదులను అజూర్ పవర్ సిఎస్ఆర్ డ్రీమ్ సభ్యులు మాన్సీ మిశ్రా, గోపి భరత్ కుమార్ రెడ్డి, అమృత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 30 లక్షల రూపాయల తరగతి గదుల నిర్మాణముతో పాటు ఐరన్ గ్రిల్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఫర్నిచర్ గ్రీన్ బోర్డ్స్, టాయిలెట్స్ తదితర సదుపాయాలు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాసెప్ప, సర్పంచ్ ఓంకారమ్మ, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణను గజమాలతో సత్కరించిన పురం ఎన్బికే ఫ్యాన్స్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురంలో డాకు మహారాజ్ మూవీ విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఫ్యాన్స్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ బండారు బాలాజీతో పాటు బాలయ్య అభిమానులు టౌన్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఎన్ రాము, నారాయణస్వామి, మోత్కుపల్లి శ్రీనివాసులు, జయ, తదితరులు గజమాలతో సత్కరించి జై బాలయ్య జై బాలయ్య నినాదాలు చేస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.



# నార్సింపల్లి సంఘటనపై చట్ట ప్రకారం వ్యవహరిస్తాం

**- జిల్లా ఎస్పీ**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామంలో ఒక ప్రేమ వ్యవహారంలో జరిగిన సంఘటనపై చట్ట ప్రకారం వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ పెనుగొండ డిఎస్పి కార్యాలయంలో ఇరు కుటుంబాల వారితో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. దాడికి దారి తీసిన కారణాలను కూడా పోలీస్ అధికారులతో ఆరాదిశారు. గ్రామానికి చెందిన అమ్మాయి అబ్బాయిలు ప్రేమ వ్యవహారంలో మైనరైన అమ్మాయిని అబ్బాయి మూడు రోజుల క్రితం తీసుకొని వేరే ప్రాంతానికి వెళ్లారు. అమ్మాయి తరఫున బంధువులు మరికొందరు గ్రామస్తులు వారి ఆచూకీ కనుక్కొని ఇద్దరినీ గ్రామానికి తీసుకొచ్చారు. అయితే అమ్మాయిని తీసుకెళ్లారన్న ఆక్రోషంతో, అమ్మాయి బంధువులు కొందరు గ్రామస్తులు కలిసి అబ్బాయిని స్తంభానికి కట్టివేసి కొట్టడంతో పాటు మొహంపై పేడ నీళ్లు చల్లి చెప్పులతో దాడి చేశారన్న సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్ గా పరిగణించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. వెంటనే పెనుగొండ డిఎస్పి



వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి రెండు కుటుంబాల వారికి రక్షణ కల్పిస్తూ భద్రతా చర్యలు చేపట్టారు. ప్రేమ వ్యవహారం గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్పీ గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఇరువురు బాధితులతో మాట్లాడి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు. మైనరైన అమ్మాయిని తీసుకెళ్లిన అబ్బాయిపై పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు, అబ్బాయి పై దాడి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని నమోదు చేసినట్లు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ తెలిపారు.

# ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

**-విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన తేదేపా శ్రేణులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను విద్యార్థు నడుమ ఘనంగా నిర్వహించారు. ఆయన 42వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని బూదిలి ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పాటశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తేదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆహర్నిషలు కృషి చేసే నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలు జరుపుకోవడం మన అదృష్టం అని, విద్యా రంగంలో ఉన్నతమైన పద్దతులను ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకొనే విధంగా ఆయన కృషి చేస్తున్నారని, అలాగే నిరుద్యోగ సమస్యను ఐటి అభివృద్దే ధ్యేయమే ఏకైక మార్గమని ఎనలేని ప్రాధాన్యత కల్పిస్తున్న మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ దేవుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని వారు ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి, పచ్చా అశోక్, మాజీ సర్పంచ్‌లు నరేశ్, నిడుమామిడి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమరెడ్డి, బొబ్బిలి రామ్మోహన్, వృషభదేవుడు, చాంద్‌బాషా, లక్ష్మీపతి, సుబ్బారెడ్డి, అనిశ్ రెడ్డి, బ్రహ్మయ్యతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## బదిలీ అయిన అధికారికి ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అయిన ఆర్ఐ సోమశేఖర్‌రెడ్డిని రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన గత సంవత్సరం నుండి గోరంట్ల తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వర్తింస్తుండగా మడక శిరకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తహశీల్దారు మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తహశీల్దారు మారుతిప్రసాద్ మాట్లాడుతూ సోమశేఖర్‌రెడ్డి తమ నిధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించేవాడని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవాడని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఓలు అశోక్, అనిల్, నాగలక్ష్మితో పాటు తదితరులు పాల్గోన్నారు.

## కడదరకుంట గ్రామంలో పశు వైద్య శిబిరం



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కడదరకుంట గ్రామం నందు పశు వైద్య శిబిరమును గురువారం ఏర్పాటు చేశారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి గ్రామంలో పశువులు, గొర్రెల్లో, సీజన్లో వచ్చువ్యాధులు గాలికుంటు వివిధ రకాల రోగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుండి క్యాంపును నిర్వహించడం జరిగినది. పశు వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరంలో 29 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు, పశువులకు ప్రథమ చికిత్స చూడి పరీక్షలు, కృత్రిమ గర్భధారణ పరీక్షలు, నట్ట నివారణ మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటముక్కల రమేష్ వడ్డే తిమ్మప్ప, మంగలి రామాంజనేయులు, గొల్ల లక్ష్మీదేవి, గ్రామ ప్రజలు, రైతులు, పశువుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు సత్యసాయి జిల్లా సబ్ జూనియర్ బాలికల హాకీజట్ల ఎంపిక పోటీలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో సత్యసాయిజిల్లా సబ్ జూనియర్ బాలికల హాకీ జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రసిడెంట్, హాకీ సత్యసాయిజిల్లా అసోషియేషన్ సెక్రటరీ బంధనాథం సూర్యప్రకాశ్ గురువారం పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీలు శనివారం ఉదయం 9గంటలకు జరుగుతాయన్నారు. ఇందులో ఎంపికైన బాలికల జట్టు ఈనెల 27 నుంచి 29వతేదీ వరకు అనంతపురంలోని ఆర్డీటీ క్రీడామైదానంలో జరిగేరాష్ట్ర స్థాయి బాలికల సబ్ జూనియర్ హాకీ పోటీలో పాల్గొంటుందన్నారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే సబ్ జూనియర్ క్రీడాకారులు 01-01-2009 తరువాత జన్మించి ఉండాలని, క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిపికెట్ తీసుకురావాలన్నారు.

## ఘనంగా నారాలోకేశ్ జన్మదిన వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ జన్మ దిన వేడుకలను గురువారం టీడీపీ, తెలుగుయ వత నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గాంధీన గర్ టీడీపీ కార్యాలయంలో కేక్కట్ చేసి వేడుకలను ఘనంగా జరుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, నాయకులు చింతలపల్లిమహేశ్ చౌదరి, పణికుమార్, పురుషోత్తంగౌడ్, మాదవరెడ్డి, , బీరె శ్రీనివాసులు, గిరికనాగేంద్ర, పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, ఇర్షాద్, రామకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు తెలుగుయువత ప్రదానకార్యదర్శిచిన్నూరు విజయ్ చౌదరి ఆధ్వర్యంలో పలువురు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వాతంత్రసమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను స్థానిక బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సీవీశేషు, విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్పాలకులతో పోరాడారన్నారు. అలాగే ఆజాద్ హింద్ ఫౌజ్ గురించి, సైనికుల ప్రాముఖ్యంగురించి పిల్లలతో ప్రసంగించారు.

## ఉర్దూ పాఠశాలలను తెలుగు పాఠశాలలకు అనుసంధానం ఆపండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్నిర్మాణంలో భాగంగా ఉర్దూ పాఠశాలలను, ఉర్దూ సెక్షన్ పాఠశాలల తరగతులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గాని నమూనా పాఠశాలలో గాని అనుసంధానం లేదా తరలింపు చేయరాదని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ (రూట ఏపీ) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ అహ్మద్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ సమీవుల్లాహ్ లు శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్పకు వినతి పత్రం సమర్పించారు. పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మండల విద్యా శాఖాధికారులు నిష్పక్షపాతంగా నిబంధనలు అనుసరించి పూర్తి చేయాలని కొరి ఉన్న ఈ నిబంధనలు మరియు సూచనల ను కొన్ని మండలాల విద్యాశాఖ అధికారులు మోడల్ స్కూల్స్ ఫార్మేషన్ లో భాగంగా తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలతో పాటు మైనర్ మీడియా (ఉర్దూ) పాఠశాలలను కూడా కలిపి 'మెర్జ్' చేస్తున్నారని డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు. డీఈవో దృష్టిలోకి సదరు విషయాలు తీసుకురాకుండానే కొందరు క్లస్టర్ హెడ్మాస్టర్లు/ఎంఈవోలు ఉర్దూ పాఠశాలలను కామన్ మీడియంలోకి 'మెర్జ్' చేయడం సమంజసం కాదనీ, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులకు ఉర్దూ పాఠశాలలను తెలుగు/ ఇంగ్లీష్ మీడియం మోడల్ పాఠశాలల్లో కలపకుండా సూచనలు జారీ చేయాలని రాష్ట్ర నాయకులు ఫైరోజ్ అహ్మద్ డీఈవో కృష్ణప్పను కోరారు. 45 మంది విద్యార్థులు ఉన్న ఉర్దూ పాఠశాలలను మోడల్ ఉర్దూ పాఠశాలలుగా స్థాపించాలని, 6, 7, 8వ తరగతులలో కనీసం 30మంది విద్యార్థులున్న ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలను, ఉర్దూ ఉన్నత పాఠశాలలుగా అప్గ్రేడ్ చేయాలని, ప్రతి ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో పిపి1, పిపి2 తరగతులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉర్దూ ఏఎంఓ ఎం అబ్దుల్ మాలిక్, రూట జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మసీహ్ వుల్లా, రుట జిల్లా నాయకులు, రీజనల్ నాయకులు, పలువురు ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వాళ్లకు సింహ స్వప్నం నేతాజీ సుభాష్ చంద్రబోస్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బ్రిటిష్ వాళ్లకి సింహ స్వప్నంలా వారి గుండెల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిలిచారని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లింగప్ప గారి పల్లి ప్రధానోపాధ్యాయుడు వై అంజన మూర్తి పేర్కొన్నారు. గురువారం మండలం లోని లింగప్ప గారి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భం గా అంజిన మూర్తి, సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వాళ్ళకి సింహ స్వప్నం లాగా మారారని విద్యార్థులు ఉద్దేశించి కొనియాడారు. బ్రిటిష్ వాళ్లని గడగడ లాలించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని, భారత స్వాతంత్రం కోసం నిస్వార్థంగా కృషి చేసినటువంటి వ్యక్తని వారిని ఆదర్శంగా తీసుకొని భారతదేశ సమగ్రత ఐక్యతలను కాపాడడానికి ఎప్పుడూ ముందు ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజన మూర్తి ఉపాధ్యాయుడు సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి తమ యువనేతకు మండల కన్వీనర్ గోవింద రెడ్డి మారుతీ ప్రసాద్ ప్రవీణ్ రెడ్డి సూర్యనారాయణ బాలాజీ ఆద్వర్యంలో కెక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకొన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంతరం నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలిని నినాదాలు చేశారు ఆనంతరం మోద గ్రామంలో వున్నా ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు మంత్రి సవితమ్మ పంపించిన నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు నారా లోకేష్ అభిమానులు పరిగి మండల ప్రజలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదుపై సూపర్ చెక్ తనిఖీ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి. బ్యాడి గెర, అగళి, మరియు రాగే లింగనహళ్లి రైతు సేవా కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఈ పంటలపై సూపర్ చెక్ తనికి చేయడం జరిగింది. రైతులు ఏ ఏ పంటలు పెట్టినారు, ఏ ఎ సర్వే నంబర్లు ఎంత విస్తీర్ణం లో పంట కలదు అని క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. రైతులు ఇంకా ఎవరైనా ఈ పంట నమోదు చేయించుకోకుంటే వెంటనే వారి పరిధిలోని రైతు సేవా కేంద్ర అధికారులను సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి కోరారు. దీనికి రైతులందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు

# విద్యుదాఘాతంతో లైన్‌మ్యాన్ మృతి



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కురు సాంగనపల్లి గ్రామంలో గురువారం ఉదయం ట్రాన్స్ కో లైన్ మ్యాన్ శివకుమార్ (45) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. కురు సాంగనపల్లిలో కాటజ్జి గారి నగేష్ తన వక్క తోట పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లో మూడు రోజులు క్రితం నుంచి హెచ్ జి ఫీజు పోయిందని ఫిర్యాదు చేయగా రామనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా విధుల్లో ఉన్న రాకేష్ కు ఫోన్ లో మాట్లాడి సదరు లైన్ మ్యాన్ శివకుమార్ ఎల్ సి తీసుకున్నాడు. నిచ్చెన సాయంతో ట్రాన్స్ పా ర్మర్ లో హెచ్ జి పీజు వేయడానికి స్తంభంపై కెక్కిన శివకుమార్ పనులు చేసేందుకు తీగలు పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై స్తంభం పైనే మృతి చెందాడు. సదరు లైన్ మాన్ శివకుమార్ రెండేళ్లుగా రామనపల్లి లైన్ మాన్ గా పని చేస్తున్నాడు. ఈ మేరకు ఎస్సై వీరేశ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోని జిల్లేడుగుంట మండల ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల నందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే,బూతన్న సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత స్వతంత్ర సంగ్రామంలో అసలు సిసలైన స్వతంత్ర సమర పోరాట యోధుడు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాల గురించి విద్యార్థులకు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆర్,సునీత, జి కరియన్న, బికే, ఇందిరమ్మ, ఎస్,లలితమ్మ, జి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత

**తనకల్లు, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలనకు మనమందరం బాధ్యతాయుతంగా కృషి చేయాలని తహసిల్దార్ శోభా సువర్ణమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం బాల్య వివాహాల నిర్మూలన కు చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కలిసికట్టుగా బాల్య వివాహాల నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని వాటిని అమలు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి బాల్య వివాహ నిషేధ చట్టాల పర్యవేక్షణ కమిటీలు సమర్థవంతంగా పనిచేసి, బాల్య వివాహాల నిర్మూలిం చాలని తెలిపారు. అనంతరం సిడిపిఓ గంగ రత్నమ్మ మాట్లాడుతూ కిషోర్ బాలిక గ్రూపులను శక్తివంతం చేయాలని తెలిపారు. బాలికలు శక్తిసామర్థ్యాలను అందిపుచ్చుకొని బాల్యవివాహాల బారి నుండి తనను తాను రక్షించుకుంటూ, ఇతర బాలికలను కూడా రక్షించే విధంగా వారి లో సాధికారతను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సమత స్వచ్ఛంద సంస్థ




జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ వివాహం చేసుకోబోయే యువకులు 18 సంవత్సరాల లోపు మైనర్ బాలికలను వివాహం చేసుకోకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ఓబులేసు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ, గ్రామ సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, మహిళా పోలీసులు సమత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ మొబైల్ మౌనిక పాల్గొన్నారు.

# ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: :ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జనార్ధన్ గౌడ్, సూపర్వైజర్ సుధాకర్ యాదవ్ అన్నారు. స్వయం సహాయక గ్రూపు మహిళలకు సాయంత్రం పూట ప్రభుత్వం ఉచిత విద్య నేర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం వెలుగు ఆఫీస్ నందు ఉల్లాస్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల లో ఉండి ఇప్పటికీ చదువు నేర్చుకొని మహిళలకు ఉల్లాస్ విద్య ద్వారా అక్షరాస్యులు కావాలని, పొదుపు సంఘాల మహిళలకు తెలియజేశారు. ఇల్లాలు విద్యావంతులైతే ఇంటితో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కుటుంబ ఆర్థిక అభివృద్ధి లో ఇల్లాలి పాత్ర చాలా ముఖ్యమని, ప్రతి ఒక్క మహిళా విద్యను నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. మండలంలో మొదటి విడతగా 1650 మందిని అక్షరాస్యులను చేయడమే లక్ష్యమని సభ్యులకు వివరించారు. ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి మాట్లాడుతూ బ్యాంకులకు



వెళ్లేటప్పుడు నగదు లావాదేవీలు చేసేటప్పుడు మహిళలకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏపిఎం వెంకటనారాయణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల పట్ల పొదుపు సంఘాల మహిళలు అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని తెలిపారు. ఇవి అన్ని తెలియాలంటే ముఖ్యంగా అక్షరాస్య త ఆవశ్యకత ఎంతైనా ఉంది కాబట్టి పొదుపు సంఘం లో ఉన్న ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు ,ఆనిమేటర్లు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి

## - నగరపాలక సంస్థ కమిషనర్‌కు, ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిషనర్‌కు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థలో పనిచేస్తూ మృతి చెందిన ఔట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ వినూత్న కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు సి .తిరుపాల్, అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికులు చనిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు,ట్రెజరర్ ఎం ఓబులేసు, సహాయ కార్యదర్శి పి జోసెఫ్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు పక్కిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర వర్ధంతి సందర్భంగా పాఠశాలకు వంటగది ఏర్పాటు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక వడ్డీ పేట లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా, సొంత నిధులు వెచ్చించి తాత్కాలిక వంటగదిని ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. పట్టణ శివారులోని వడ్డీపేట పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, విద్యార్థుల సౌకర్యార్థం సరియైన ఆట స్థలం, రక్షణ కొరకు గేటు, మధ్యాహ్న భోజనం తయారీకి అవసరమైన వంటగది లేక ఇబ్బందులు పడుతున్నట్లు పాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తమ దృష్టికి తేవడంతో తాము, ఉత్తమ నాయుడు తో కలిసి సొంత నిధులు వెచ్చించి మధ్యాహ్న భోజన తయారీ అవసరమైన తాత్కాలిక వంటగదిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, ఉత్తమ నాయుడు,నారాయణ స్వామి, చంద్ర, రామమూర్తి, ఉపాధ్యాయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా నిలిచిన మార్నింగ్ వాకింగ్ టీమ్

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఆటోలో ఉన్న బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆటోతో పాటు ఆటోలో ఉన్న స్టీల్ సామాన్లు పూర్తిగా ఖాళీ బూడిదయిన సంఘటన తెలిసిందే.ఈ సంఘటనతో బాధితుల ఆర్ధనాదాలకు చలించిపోయిన మానవీయ కోణంలో బాధితులకు బాసటగా మార్నింగ్ గ్రౌండ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యం లో 21,500 రూపాయలు బాధితులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నార్పల మండలంనకు జీవనోపాధి కోసం వచ్చి సర్వం కోల్పోయిన బాధితులను దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ నిచ్చెన మెట్ల సురేష్, కోళ్ల పేరా చికెన్ సెంటర్ జాఫర్ వలి,బేకరీ శేషు,దుగుమర్రి



భయపరెడ్డి, మూగేతిమ్మంపల్లి కుళ్లాయప్ప,జువెలరీ షాప్ సయ్యద్ భాష,ఇలియాస్, టింకర్ భాష, సంజీవరెడ్డి, రెడ్డి జ్యువెలర్స్ శంకర్ రెడ్డి,సలీం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# 8 పదుల వయసులో.. చదువుల తల్లి ప్రమీలమ్మ

**- 13 ఏళ్లుగా 21 గ్రామాల్లో పేద విద్యార్థులకు అండగా - ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు, డిజిటల్ స్లేట్స్ పంపిణీ**

**- బడుగు బలహీన వర్గాలకు అండగా ఏజీఎస్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు**

**- ఆ మహా తల్లికి చేదోడుగా కుమారుడు, కూతురు చేయూత - అనంత ప్రజల మన్ననలు పొందుతున్న ఏజీఎస్ కుటుంబం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆమె అలుపెరగని అవిశ్రాంత శ్రామికురాలు. ప్రతి పేద విద్యార్థి, విద్యార్థినులు చదువుకోవాలనే లక్ష్యంతో , ఎందరో బడుగు బలహీన వర్గాలకు అండగా ఏ జి ఎస్ రెడ్డి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి అనంత ప్రజలు మన్ననలను పొందుతుంది ఆ కుటుంబం. మరిన్ని వివరాలు ఒకసారి పరిశీలిస్తే.. ఏ జి ఎస్ రెడ్డి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి గత 13 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలోని సుమారు 21 గ్రామాలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు, డిజిటల్స్ స్లేట్స్ మరియు వారి చదువుకు ఏమి అవసరమో వాటన్నిం టినీ సమకూరుస్తూ పిల్లలందరూ చదువుకోవడానికి 82 సంవత్సరాల ఆ మాతృ మూర్తి ప్రమీలమ్మ శ్రమిస్తున్న తపన అనిర్వచనీయం. సుమారు మూడు లక్షల నోటు పుస్తకాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు పంపిణీ చేశారని తెలిసింది. దీంతోపాటు పర్యావరణహిత పేపర్ పెన్నులు కూరగాయల విత్తనాలు ఉన్న పేపర్ పెన్సిళ్లు వేల సంఖ్యలో ఈ గ్రామాల్లోని పేద పిల్లలకు అందించా రు.

**పది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్**

జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులకు పదో తరగతి లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉచితంగా వందలాది మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కూడా పంపిణీ చేస్తుంది. ఈ సందర్భంగా ఆమెను మేజర్ న్యూస్ పలకరించగా... కేజీ ప్రమీలమ్మ మాట్లాడుతూ పిల్లల చదువు మీద పెట్టే ప్రతి రూపాయి ఖర్చు కాదని అది భావితరాల మీద పెట్టే పెట్టుబడని మన దేశ భవిష్యత్తు బాగుండాలంటే మన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లల చదువుకు కావలసిన అన్ని





సమకూర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. అందులో భాగంగానే ఇప్పటికే ఎన్నో పాఠశాలలో లైబ్రరీకి కావాల్సిన పుస్తకాలు అన్ని సమకూర్చామని సైన్స్ ల్యాబ్ కి కావాల్సిన వస్తువులు సమకూర్చామని అలాగే కంప్యూటర్లు ల్యాప్టాప్ లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. రానున్న 11 నెలల్లో కనీసం ఐదు డిజిటల్ లైబ్రరీలో మరో ఐదు సైన్స్ ల్యాబ్స్ మన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభిస్తామని తెలియజేశారు. అం తేకాకుండా బాగా చదువుకునే పిల్లలకు ఉచితంగా ల్యాప్టాప్స్ ఇవ్వడం కూడా జరుగుతుందని తెలియజేశారు. తాను చేపడుతున్న ఈ మొత్తం సేవలకు తన కుమారుడు డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకుడు అనంతపురం అనిల్ కుమార్, తన కుమార్తె డాక్టర్ అనిత సహకారం ఎంతో ఉందని గర్వంగా చెప్పారు. ప్రతి పేద విద్యార్థులను నాణ్యమైన విద్యతో ఉన్నత శిఖరాలకు ప్రోత్సహించడమే తమ లక్ష్మని, ఊపిరి ఉన్నంతవరకు పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడతామని అన్నారు. అనంతపురం నగరంలో ఉండే ఎంతో మంది కోటీశ్వరులు కనీసం ఒక పేద విద్యార్థిని దత్తత తీసుకొని వారి చదువుకు కావాల్సిన అన్ని సమకూర్చి ఈ సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

**- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు.స్థానిక పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నాయకులు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా తెదేపా నాయకులు మరియు కళాశాల విద్యార్థులు అదేవిధంగా కళాశాల ఉపాధ్యాయులతో కలసి వారు కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడకు వచ్చిన వారికి వారు కేక్ ను పంచిపెట్టారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, తనకు స్ఫూర్తిగా నింపిన నాయకుల్లో లోకేష్ ఒకరనరన్నారు.. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే లక్ష్యంగా లోకేష్ కష్టపడుతున్నారని ఆయన తెలిపారు. తెదేపా కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి.. సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడిగా లోకేష్ నిలిచారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తన వంతుగా ఆయన కీలక పాత్ర



పోషిస్తున్నారన్నారు. కష్టాల్లో ఉన్న తెదేపా పార్టీని, నాయకులు, కార్యకర్తలకు యువగళం పాదయాత్ర ధ్వారా నాయకులకు అండగా నిలిచి ఆయన వారిలో ధైర్యం నింపారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. పెట్టుబడులు ఆకర్శించేవిధంగా ఆయన దేశవిదేశాలు తిరుగున్నారని రాష్ట్ర అభివృద్ధి కి ఆయన చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో ఆయన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మండల కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి, తెలుగు యువత, సాగు నీటి సంఘం అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టిడిపి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండల టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్డే నారా లోకేష్ బాబు అంటూ... నాయకులు ,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ.. కేక్



తినిపించుకుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్ నారాయణ, మాజీ కన్వేర్ హనుమప్పా చౌదరి, కందులు ఓబుల పతి ,గాలి నరసింహులు, ఆ క్కులన్న, కార్తీక్ నందన్ ,ఉమాపతి ,అంకే ఆనంద్, నేసే సద్దన్నప్ప, దొడ్డే రాజశేఖర్ , చాకలి రవి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అల్ట్రా మారథాన్ రన్ స్పెయిన్ బృందానికి ఘనస్వాగతం

ధర్మవరం మేజర్ న్యూస్: ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో స్పెయిన్ దేశస్థులు నిర్వహించిన పదవ అల్ట్రా మారథాన్ రన్ గురువారం మండలంలోని చిగిచెర్ల మీదుగా సాగింది. ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ ప్రమీల, ఏటీఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్థులు తప్పెట్లుతో ఘనస్వాగతం పలికారు. ఈ రన్లో స్పెయిన్ దేశస్థులు మన్నీల నుంచి చిగిచెర్ల, మూష్టురు మీదుగా బత్తలపల్లికి వెళ్లారు. చిగిచెర్లలో మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని ఫకార్డులు పట్టుకుని హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. స్పెయిన్ దేశస్థులు వెళ్లే రహదారిలో రంగురంగుల ముగ్గులు వేసి, మామిడితోరణాలతో అలం కరించి స్వాగతం పలికి వారికి నమస్కారాలు చేస్తూ కరచనాలతో ముందుకు సాగనంపారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఈ రన్ కార్యక్రమాన్ని స్పెయిన్ దేశస్థులు చేస్తున్నట్లు ఆర్డీటీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది. మహిళ సంఘాలు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలు తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్‌హెచ్ఓ

తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లవారిపల్లి, ఉస్తిని పల్లి గ్రామాలలో గురువారం నిర్వహిస్తున్న



104 వైద్య సేవలను కదిరి డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ ఆకస్మికంగా చేశారు. 104 సేవలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని విషయా లపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం104 లో రికార్డులు మందులు, సిబ్బంది యొక్క రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు లోకేశ్వర్ రెడ్డి, ధర్మ రాజు, వైద్య సిబ్బంది ఓబులేసు, మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి, ఉమా దేవి, రజిని, ఆంజనేయులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత పరిశ్రమకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేత పరిశ్రమకు బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలని చేనేత కార్మికసంఘం జిల్లా నాయకులు ఎస్ హెచ్ బాషా, హరికుమార్, వెంకటస్వామి, రామాంజినేయులు పేర్కొన్నారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు... చేనేత పరిశ్రమ రోజురోజుకు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోతోందన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన చేనేత పరిశ్రమను తుంగలోకి తొక్కుతు న్నారన్నారు. చేనేతల ఆకలిచావులు, ఆత్మహత్యలు కనిపించ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి చేనేతల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఇంతవరకు హామీలు హామీలుగా మిగిలిపోయాయన్నారు. ప్రధానంగా చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దుచేయాలని, రీఎంబర్స్మెంట్ అమలు చేయాలని 200 యూనిట్ల ఉచిత కరెంటుకు వెంటనే జీఓ విడుదలచేయాలని, సహకార సం మాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడి, పావలావడ్డీ రిబేటు బకాయిలు వెంటనేచెల్లించాలని డిమాండ్ చేశారు. బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దుచేయాలని,పనిచేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలని,



చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం షెడ్తో కూడిన ఇళ్లు నిర్మించాలని, 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని, ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.10లక్షలు, ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా, అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం పట్టణకార్యదర్శి మారుతి, సీఐటీయూ నాయకులు ఎల్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఏఓ రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఏవో రాంప్రసాద్ మహిళల మీద చేస్తున్న లైంగిక వేధింపులు, పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్, హాస్పిటల్స్ సిబ్బందిని బెదిరించడం, బూతులు తిడుతున్న విషయంపై ఇతని అవినీతి అక్రమాల మీద 28/12/2024 తేదీన విచారణ జరిగినది, అయినా ఇప్పటివరకు అతని మీద చర్యలు లేవని వెంటనే ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పరిపాలన అధికారిగా ఏవోగా పనిచేస్తున్న రాంప్రసాద్ వికృత చేష్టలు, మహిళలను లైంగిక వేధింపులు, అవినీతి పాల్పడుతూ మరియు సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ హాస్పిటల్ వాతావరణన్ని కలుషితం చేస్తున్నారన్నారు. హాస్పిటల్స్ సూపరిడెంట్ ఇతని చర్యలను నియంత్రించి పై అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారని, సూపరిడెంట్‌ను ఓవర్ లుక్ చేస్తూ వారికి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నారన్నారు. అందుకు సూపరిడెంట్ సూపరిడెంట్ ఉద్యోగమే వద్దు నేను డాక్టర్ గా మాత్రమే ఉంటానని అనేక మందితో మాట్లాడడం జరిగిందన్నారు. హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజలు ఏవో రాంప్రసాద్ చర్యలు మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగినది. ఇతని మీద ప్రజల నుండి, హాస్పిటల్స్ సిబ్బంది నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వరకు అతని మీద ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా ఈ విషయాల మీద స్పందించి ఏవో రాంప్రసాద్ రావును సస్పెండ్ చేసి, అతని వికృత చేష్టల మీద క్రిమినల్ కేసులను నమోదు చేయాలని తెలుపుతున్నామన్నారు. లేకపోతే ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నది, ఇదే విషయం మీద భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు.

# తల్లికి వందనం పథకాన్ని అమలు చెయ్యాలి

**జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి - పీడీఎస్‌యూ**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపటకముందు ఇచ్చిన వాగ్దానాన్ని తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలని విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా పీడీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ. తల్లికి వందనం పథకం అమలు చేయాలనీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి తల్లిదండ్రులకి యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేనిఫెస్టో లో తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం అమలు చేస్తామని నిర్ణయాన్ని తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వ మాటలు నమ్మి లక్షల మంది తల్లులు పెంచుకున్న ఆశలను అడియాశలు చేశారని మండి పడ్డారు. ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేస్తాం అన్నారు. ఇప్పుడు మళ్ళీ వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తాం, అంటూ మోసం చేయవద్దు అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం గురించి పునరాలోచించి ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టినప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించాడు. జనవరి 2025 సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇవ్వడం




జరిగింది అన్నారు. జనవరి ఒకటో తారీకు పోయి 22 రోజులు అవుతున్నప్పటికీ ఇంతవరకు నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ పైన స్పందించకపోవడం నిరుద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కొడుకు మాత్రం ఉద్యోగం సంపాదించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాళ్ళ అన్నకి ఉద్యోగం ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారు కానీ ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులను మాత్రం గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ని యుద్ధ ప్రాతిదికన ప్రకటించాలి. లేని పక్షంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, కార్యదర్శి బాబా పక్కద్దీన్ పీడీ.ఎస్.యూ నాయకులు పవన్ కుమార్, సంతోష్, మహమ్మద్ గౌస్, ముస్తాపా, రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్, ఈనాయక్, జాపర్ సాద్దిక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరిటాల రవి వర్ధంతికి తరలిరండి

**-టిడిపి నాయకుల పిలుపు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీమంత్రి దివంగత పరిటాలరవీంద్ర 20వ వర్ధంతి వేడుకలకు తరలిరావాలని టీడీపీ నాయకులు పిలుపు నిచ్చారు. పట్టణం లోని గాంధీనగర్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు అందజేయడం జరుగుతుం దన్నారు. ఆ తరువాత వెంకటాపురంకు వెళ్లి పరిటాల రవీంద్ర ఘాట్ను సందర్శించి నివాళు లర్పించడం జరుగుతుందన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు. పరిటాల అభిమానులు ఉదయం 9గంటలకు గాంధీనగర్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని వారు కోరారు.

## "పరాక్రమ దివస్" సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు




**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల నందు "పరాక్రమ దివస్" కార్యక్రమంలో భాగంగా నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ ఎం నాగరాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు "క్విజ్" పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలలో జవ హర్ నవోదయ విద్యాలయ పాఠశాల విద్యార్థులు 17మంది, లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 6మంది, వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ 15 మంది, వాసవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 20 మంది, జడ్పీహెచ్ఎస్ పులమతి 20 మంది, ఎం జె పి (బాలురు లేపాక్షి) 15మంది, ఎం జె పి (బాలికలు)టేక్ లోడ్ 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. జవహర్ నవోదయ విద్యార్థులు 100కు 93 మార్కులతో మొదటి స్థానం, రెండవ స్థానం ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులు వందకు 92మార్కులతో, 100కు 80మార్కులతో ఎంజెపి పాఠశాల విద్యార్థులు, 100కు 61 మార్కులతో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ గెలుపొందిన వారికి బహుమతులు మరియు ప్రమాణ పత్రం బహుకరించారు. అష్రాఫ్ అలీ (టీజీటీ ఇంగ్లీష్) ఉపాధ్యాయుడు క్విజ్ మాస్టర్ గా వ్యవహరించగా, కె రాధారెడ్డి అనుసంధానకర్తగా వ్యవహరించారు. సాంకేతిక వ్యవహార కర్తగా టి వెంకటరమణ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో పాటు వచ్చిన ఉపాధ్యాయులకు జవహర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సిబ్బంది ఎంజెపి పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కెవి చలపతి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కనకదాసు జయంతోత్సవాల్లో భాగంగా మదనపల్లిలో జరిగిన రాష్ట్ర కురుబ సంఘం సమావేశంలో నూతన రాష్ట్ర కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జబ్బాల శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కెవి చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ వారిని పూలమాల దుశ్శాలువా, మెమొంటోలతో ఘనంగా సంఘం పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురబ సంఘం నాయకులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉపా అధ్యక్షులు కురుబ సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కురబ కుటుంబ సభ్యుల పెద్దలకి కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## ప్రయాణికుల ఇబ్బందులు తొలగించడానికి సిమెంట్ బల్లల ఏర్పాటు

### – సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బస్సు షెల్టర్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం సొంత నిధులు వెచ్చించి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు తెలిపారు. ముదిగుబ్బ కేంద్రంగా నిత్యం వందలాది మంది ప్రయాణికులు, చుట్టుపక్కల, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని, బస్సుల కోసం ఎదురు చూసే సమయంలో ప్రయాణికులు కూర్చోవడానికి, పేద తీరడానికి సరి అయిన సౌకర్యా లు లేక పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుకాణాలకు అడ్డంగా ఉంటున్నా రని వ్యాపారులు పక్కకు పొమ్మని చెప్పడంతో వారు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో నిలుస్తున్నారన్నారు. వారు ప్రయాణించాల్సిన బస్సులు వచ్చే వరకు దుమ్ము ధూళి ఎండా వాన లకు గురి అవుతూ ఉండేవారని, వారి ఇబ్బందులను గుర్తించి సొంత నిధులు వెచ్చించి స్థానిక బస్సు షెల్టర్ వద్ద మూడు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశామన్నారు. బస్సుల కోసం వేచి ఉండి ప్రయాణికులు ను చిరు వ్యాపారులు అడ్డుగా ఉన్నారని చిరాకు పడడం జరిగేదని, ఈ సిమెంట్ బల్లలు ఏర్పాటుతో బస్సు వచ్చేవరకు సేదతీరే అవకాశం ఏర్పడింది. పలువురు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్సు షెల్టర్ వద్ద మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత వైకాపా అరాచకాలు అవినీతి, దౌర్జన్యాల, ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొంటూ, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర, యువగళం కార్యక్రమాలు నిర్వహించారన్నారు. నేడు రాష్ట్ర మంత్రిగా రాష్ట్రంలో పారిశ్రామిక, ఐటీ రంగాల ఏర్పాటుకు, ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పార్టీకి ప్రాణాధారమైన కార్యకర్తల సంక్షేమానికి భద్రతకు పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య శేఖర్ రాజు, సురేంద్ర, ఆనంద్, మహబూబ్ పీరా, తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షులు రాధమ్మ, చంద్ర, నారాయణస్వామి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన నగర కమిషనర్

### – పరిశుభ్రత నియమాలను పాటించాలని ఆదేశం



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను గురువారం ఉదయం నగరపాలక సంస్థ నగర కమిషనర్ మల్లికార్జున రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్ పరిసరాలలో తప్పనిసరిగా పరిశుభ్రత నియమాలను పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్ లో భోజనం ఉండాలన్నారు. ఆయన క్యాంటీన్ కు వచ్చిన వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. భోజనం బాగుందా ఎలా ఉంది అంటూ వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సకాలంలో వచ్చే ప్రతి ఒక్కరికి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అపరిశుభ్రతకు చోటు లేకుండా వ్యవహరించాలని ఆయన తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### – రాజకీయ పార్టీల డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్: పెన్నా, జయమంగళీ నదులలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రజా సంఘాల,రాజకీయ పార్టీల నాయకులు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై, అధికారుల పై ఇచ్చిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సదరన్ జోన్లో శ్రీ సత్య సాయి జిల్లా పరిసర ప్రాంతాలలో అనేక ఏటిగడ్డ ప్రాంతాల నుండి కొందరు స్వలాభం కోసం ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తు న్నారు. అందులో భాగంగా హిందూపురం పరిసర ప్రాంతాలు ఉన్న పెన్నా నది, జయమాంగళీ నది నుండి రోజుకు వందలాది ప్రైవేటు వాహనాలలో అక్రమంగా పక్క రాష్ట్రాలకు ఇసుక తరలిస్తుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు .అందువలన జై భారత్ భీమ్ రావుపార్టీ వారు రాష్ట్ర నాయకులు కోర్టును ఆశ్రయించి పిటిషన్ వేయడం జరిగింది. అక్కడ ప్రభుత్వం తరఫున న్యాయవాది పాల్గొని మా కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క వాహనం ఇసుకను కూడా తరలించడం లేదని వాదన వినిపించటం జరిగింది. ఇది తెలిసిన తర్వాత రాజకీయ పార్టీలుగా చాలా బాధతో ఈ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది అన్నారు. అదేవిధంగా తుడార్ట్ ఏరియా అయిన కరువు మండలాల్లో ఒకటైన పరిగి మండలం జయ మంగలి నదిలో, హిందూపురం పక్కన ఉన్న పెన్నా నదిలో ఇసుక పై వాల్టా




చట్టాన్ని తుగ్గులో తొక్కి పక్క రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించి కోట్లాది రూపాయలు సంపాదిస్తుంటే ఇది చూసి చూడనట్టుగా అధికారులు చోద్యం చుస్తున్నారు.నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అడ్ జియాలజీ, జిల్లా రెవిన్యూ యంత్రాంగ మొత్తం చూసి చూడనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నేటికీ ఎవరిపైన ఏ చర్యలు లేవు మరి అధికారులను ప్రభుత్వాన్ని ఏమనుకోవాలి అందువల్ల తక్షణం అక్రమంగా తరలిస్తున్న ఇసుకఅరికట్టాలని దీనికి సహకరిస్తున్న అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ భీమ్ రావు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరు నాగరాజు, ఆర్ఎస్పి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, దళిత సమైక్య నాయకులు ఎస్.నారాయణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది రవికుమార్, న్యాయవాదులు శివ, గోపాల్, వెంకటేశులు, నరసింహులు, నరసింహ మూర్తి పాల్గొనడం జరిగింది.

### దారులు వేరైనా గమ్యం ఒకటే అని చాటిన నేత

# నేతాజీ సుభాష్ చంద్రబోస్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: బ్రిటిష్ దొరల పాలన పారద్రోలి, దేశ స్వాతంత్ర్య సాధనకు ఆయుధాలు పట్టిన, దారులు వేరైనా గమ్యం ఒకటి అని చాటిన ధీరుడు నేత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని గురువారం స్థానిక బస్సుల వద్ద నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. దేశ స్వతంత్ర సాధన కోసం మిత వాదులు అహింసా మార్గంలో ఆందోళనలు చేపట్టిన, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొనడానికి, దెబ్బకు దెబ్బ తీయాలన్న రీతిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రపంచవ్యాప్తంగా గల భారతీయుల ఆధ్వర్యంలో ప్రత్యేక హింద్ ఫౌజును ఏర్పాటు చేసి, యువతీ యువకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆయుధ పోరాటం చేశారన్నారు. బలమైన బ్రిటిష్ సామ్రాజ్య సైనిక శక్తిని ఎదుర్కొనడానికి బలమైన సైన్యాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రపంచ దేశాల సాయం కోరారన్నారు. దేశ స్వతంత్ర సాధన కోసం నేతాజీ చేసిన త్యాగాలు సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి వెంకట రమణ, ఎంఈఓ రమణప్ప, సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు, రంగ నాయకులు, సూర్య శేఖర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసినేని ప్రభాకర్, ఆనంద్, నారాయణ స్వామి, తెలుగుదేశం మహిళా సంఘం అధ్యక్షులు రాధమ్మ, మహబూబ్ పీరా, చంద్ర, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి దేశ స్వాతంత్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## కక్కలపల్లి పంచాయతీలో త్వరలోనే సిసి రోడ్ల పనులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు శాసన సభ్యులు పరిటాల సునీత ఆదేశాలు మేరకు కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని మూడవ గ్రామ సచివాలయం పరిధి లోని రాజహంస గోల్డెన్ హోమ్స్ నుండి చమన్ ఫంక్షన్ హాల్ వరకు రూ. 5 లక్షల రూపాయలతో సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా, టిడిపి నాయకులు జయ కృష్ణ మాజీ జెడ్.పి.టి.సి వేణుగోపాల్, స్టార్ డీలర్ కుమ్మర రామంజి, రామాంజినేయులు స్థానిక కాలనీవాసులకు తెలియజేశారు. గురువారం కక్కలపల్లి కాలనీలో వారు పర్యటించి స్థానిక కాలనీవాసులతో మాట్లాడారు. సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో రూ.5 లక్షలతో సిసి రోడ్లు వేయాలని చర్చించామని, అతి త్వరలో రోడ్డు ను వేయుటకు చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేశారు.

## జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా నల్లచెరువు పంచ రత్నమ్మ ఎంపిక



కదిరి, మేజర్ న్యూస్: భారత రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ బి.పంచరత్నమ్మ ఎంపిక కాబడినట్లుగా డిల్లీ నుండి ఉత్త ర్వులు వచ్చాయి. పంచాయతిలో వున్న 25 కార్యక్రమాలలో అత్యుత్తముగా 5 కార్యక్రమాలపైన అధ్యయనం చేసిన కేంద్ర కమిటి సభ్యులు నల్లచెరువు నందు పరిశుభ్రత, నీటి సరఫరా, వీధి లైట్లు, రోడ్లు, పన్నులు వసూలు తదితర అత్యున్నత ప్రతిభ కనబరచిన సర్పంచ్ పంచర త్నమ్మను భారత దేశ రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డును తన భర్త ఆర్టీసీ ఎడిసి ఉత్తన్న తో కలసి పంచ రత్నమ్మ అందుకోనున్నారు. ఈ అవార్డుకు ఎంపికయినందులకు తనకు ఎంతో సంతోషంగా వున్నదని పంచ రత్నమ్మ తెలిపారు. నల్లచెరువు ఆర్టీసీ ఉద్యోగి ఎడిసి ఉత్తన్న భార్య పంచరత్న మ్మకు జాతీయ అవార్డు పొందినం దులకు కదిరి డిపో విశ్రాంత అసిస్టెంట్ మేనేజరు హరి మోహన్, డిపో మేనేజర్ మైనోద్దీన్, ట్రాఫిక్ సూపర్వైజరు పెద్దన్న, ఎన్.ఎం.యు.ఎ నాయకులు, ఇ.యు, బై భీం అసోసియేషన్ నాయకులు అభినందనలు తెలిపారు.

# కుబేర్ యాదవ్ సేవలను అభినందించిన గ్రామస్తులు

**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పది**

**మళ్ళీపల్లి జాతరలో కుబేర యాదవ్ అధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం**

**శ్రీకృష్ణుని విగ్రహానికి రూ.60వేలు చెక్కును గ్రామస్తులకు అందజేత**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు, అఖిలభారత యాదవ జిల్లా సంఘం అధ్యక్షుడు జి కుబేర్ యాదవ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు మల్లేపల్లి గ్రామస్తులు అభినందించారు. ఆయన సేవను ప్రశంసిస్తూ కుబేర యాదవ్ ను ఘనంగా సత్కరించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదని టిడిపి నాయకుడు, అఖిలభారత యాదవ జిల్లా అధ్యక్షుడు జి కుబేర యాదవ్ అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మల్లెపల్లి గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ క్రమంలోనే ఈ కార్యక్రమానికి ముందుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవత మూర్తికి అర్చకులు ఆధ్వర్యంలో వివిధ రకాల పూలమాలతో శోబాయమానంగా అలంకరించారు. కాగా కుబేర యాదవ్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. తమ గ్రామంలో మంగళవారం రోజున చౌడేశ్వరి జాతర మహోత్సవంలో పాల్గొనే భక్తాదులకు కుబేర్ యాదవ్ అడిగిన వెంటనే రూ.10,000లు రూపాయలును ఆర్థిక వితరణ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకోవడం విశేషం అన్నారు. అంతేకాకుండా మల్లెపల్లి గ్రామంలో శ్రీకృష్ణ ఆలయానికి ఏకశిలా శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటుకు కుబేర్ యాదవ్ ఆర్థిక సహకారంతో రూ,60,000లు చెక్కును గ్రామస్తులకు అందజేసి, తన పెద్ద మనసును గొప్ప మానవత్వాన్ని భక్తి భావాన్ని సేవాభావాన్ని చాటుకున్నారన్నారు. సమాజంలో డబ్బున్న వారు ఎంతోమంది వున్నారని, సేవా కార్యక్రమాలులో పాలు పంచుకునే పెద్ద మనసున్న మహనీయులు కొందరే ఉంటారు అని, ఆయనే కుబేర్ యాదవ్ అని గుర్తు చేశారు. కుబెర్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలును వారు బేష్ అని అభినందించారు. ఆయనను ఆ కుటుంబ సభ్యులను ఆదేవుడు ఆరోగ్య అష్ట ఐశ్వర్యాలు ఆయుస్సు ప్రసాదించాలా చల్లగా దీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో ఆలయ సభ్యులు, గ్రామ పెద్దలు కుబేర్ యాదవ్ కు పూలమాలవేసి దృశ్యాలకప్పి ఘనంగా సత్కరించినారు. సమాజంలో మీరు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మీరు ప్రజలచే గొప్ప కీర్తిని పొందాలని కోరారు. అన్నదానానికి అడిగిన వెంటనే శ్రీకృష్ణుని విగ్రహానికి ఆర్థిక సాయం అందించినందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కుబేర్ యాదవ్ మాట్లాడుతూ తాను నాడు సేవా మూర్తి మదర్ తెరిసాను నేడు కళ్యాణదుర్గం కూటమి శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబును ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తు, తాను తనకు దేవుడిచ్చిన తన శక్తి కొలది సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించి , సేవా కార్యక్రమాలును కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**స్థానిక పార్టీ కార్యాలయంలో కేకు కోసం సంబరాలు చేసుకున్న తెదేపా శ్రేణులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీలో పరిశ్రమల స్థాపన కోసం తనవంతు పరితపిస్తూ దావోస్ లో జరుగుతున్న ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో పలువురి పారిశ్రామికవేత్తలతో భేటీ అయి, రాష్ట్రంలో పెట్టుబడును పెట్టడానికి ఉన్న అపారమైన అవకాశాలను వారికి వివరించడంలో రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన వంతు సమర్థతను చాటుకున్నారని తెదేపా మండల కన్వీనర్ ఎన్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్, మాజీ సర్పంచు ఎర్రగుంట్ల వెంకటేశు లు , ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, మాజీ ఎంపీపీ సీ. నాగేశ్వరరావు తెలిపారు గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో రాష్ట్ర విద్యా ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు యువ గళం పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా తన పదునైన వాగ్దాటితో తెదేపా శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపి వారిలో నూతన ఒరవడిని నింపారని కొనియాడారు. మంగళగిరి శాసనసభ్యులుగా రికార్డ్ స్థాయి మెజార్టీతో విజయదుంది మోగించారని గుర్తు చేశారు. రికార్డ్ స్థాయిలో తెదేపా ప్రాథమిక సభ్యత్వాలు తీసుకురావడంలో మీ కృషి అమోఘమని తెలిపారు. దావోస్ లో జరిగిన ఎడ్యుకేషన్ గవర్నర్ల సమావేశంలో లోకేష్ ప్రసంగించి, భావితరాల కోసం ఇన్నోవేషన్ హబ్, డేటా ఫ్యాక్టరీ, ఏఐ విశ్వవిద్యాలయం, ఇంటలిజెంట్ పరిశ్రమల కోసం పర్యావరణ వ్యవస్థను నిర్మించడం అనే అంశాలపై తన మాటల తూటాలతో ప్రపంచ పారిశ్రామికవేత్తల్లో రాష్ట్రం పట్ల ఒక గొప్ప నమ్మకాన్ని కల్పించారని పేర్కొన్నారు. మంత్రిగా మరింత పరిణీతి సాధించి స్వర్ణాంధ్ర సాధనలో తన వంతు పాత్ర పోషించాలని పలువురు తెదేపా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, వేల్పుల వాసు, నెట్టెం రాంబాబు, ఏళ్ల తిమ్మప్ప, మాజీ సర్పంచ్ ఓబులేసు, నిమ్మల ప్రసాద్, కురుబ రమేష్, వేల్పుల శ్రీనివాసులు, పల్లా నరసింహులు, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, తాజుద్దీన్, ఈడిగ వేణు గౌడ్, నరేష్, ప్రభాకర్ , పల్లా హరినాథ్, శంకర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నాయకుల సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గ్లాస్ గుర్తును కేటాయించడంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జనసేన నాయకులు ఆరికేరి జీవన్ కుమార్, రవితేజ, ఫిరోజ్, సురేష్, జిలాన్లు గురువారం ఓ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ఎన్నో సంవత్సరాలు ప్రజల కోసం ఎంతో కష్టపడ్డాడని, ఆ కష్టాన్ని ప్రజలు గుర్తించి గత ఎన్నికల్లో విజయాన్ని అందించారన్నారు. మేము ఎప్పటికీ ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని, ఆయన కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేసే ఏకైకవ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయనకు భగవంతుడు కూడా అన్ని విధాలుగా సహకరిస్తాడని కొనియాడారు. అలాగే ప్రైమ్ 9 మీడియా ఛానల్ పార్టీ కోసము పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎంతో అండగా ఉందని పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఎంతోమంది నాయకులు ఎన్నికల్లో గెలిచాక వారు చేసిన హామీలు అన్ని మర్చిపోయి దోచుకోవడం చూసాము. కానీ మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచి ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నాడు. అంతేకాకుండా అలుపెరుగని నాయకుడిలా ప్రజా సమస్యల పట్ల ముందుండి పోరాడుతున్నాడు. ఇలాంటి నాయకుడే మన రాష్ట్రానికి కావాలి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేశ్ జన్మదినంను పురస్కరించుకొని విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, యువ నేత నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా డొనిముక్కల రోడ్డు కస్తూరిబాయ్ స్కూల్ నందు నారా లోకేష్ అభిమాన సంఘం అధ్యక్షుడు జే ఆనంద్ రెడ్డి సమక్షంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి వేడుకను నిర్వహించి బుక్స్, పెన్స్, స్టీల్ గ్లాసులు, బుక్ ప్యాడ్స్ అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడు తండ్రికి తగ్గ తనయుడు మన నారా లోకేష్ తనకంటూ గుర్తింపు తీసుకొని అప్పుడు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా, ఇప్పుడు విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రిగా చదువుకునే విద్యార్థులకు ఒక ముఖ్యమంత్రి లాగా ఎదిగిన విధానంను మీరు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మహిళలకు 50% రిజర్వేషన్స్ అవుతుంది, అప్పుడు మీరు కూడా రాజకీయంలోనూ రాణించాలని గుమ్మనూరు జయరాం సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, పత్తి హిమబిందు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎన్‌హెచ్ హైవే విస్తరణ పనులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి విన్నవించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతాం

**బళ్లారి ఎంపీ తుకారాం**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హీరేహాళ్ లో జరుగుతున్న ఎన్‌హెచ్ హైవే పనుల వివాదంపై బళ్లారి ఎంపీ తుకారం హీరేహాళ్ కు విచ్చేసి స్వయంగా పరిశీలించారు. గురువారం హీరేహాళ్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి వెంకటేశ్ ( నాగల్లి రాజు) పిలుపుమేరకు బళ్లారి ఎంపీ విస్తరణ పనులపై గ్రామ ప్రజలతో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా బళ్లారి ఎంపీ మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా( ఎన్ హెచ్ హైవే ) కేంద్ర మంత్రి నితిన్ గట్కరి దృష్టికి తీసుకువెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బళ్లారి ఎంపీ తుకారం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళి రాజు, ఆయన అనుచరులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ విధేయుడికే పట్టం

**దుర్గం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు తొండ వెంకటేశులు ఎన్నిక**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా, హీరేహాళ్ కు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు తొండ వెంకటేశులు నూతనంగా పార్టీ నియమించింది. తొండ వెంకటేశులు వైసీపీ పార్టీకి వీర విధేయుడుగా, పార్టీ క్రమ శిక్షణ కలిగిన నాయకుడిగా, ప్రజాదరణ కలిగిన నాయకుడిగా, కావడంతో బీసీ సెల్ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడుగా వైసీపీ అధిష్టానం నియమించింది. అనంతరం వెంకటేశులు మాట్లాడుతూ పార్టీ తనకు సముచిత స్థానం కల్పించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించేందుకు కృషిచేసిన వైసీపీ అధినాయకత్వానికి, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయినా కొనకొండ్ల రాజేష్‌ను అనంతపురం టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు కలిసి కొనకొండ్ల రాజేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోలర్ నాగరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ఉన్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులను శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందని ఆయన విలేకరులకు తెలియజేశారు.

# జనసేన పార్టీ వీరమహిళ హీరమ్మను పరామర్శించిన జనసేన నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం జనసేన పార్టీ వీర మహిళ హీరమ్మ అనారోగ్య కారణంగా సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ నందు శాస్త్ర చికిత్స చేపించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం జనసేన నేత అరికేరి జీవన్ కుమార్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు అనంతరం అనంతపూర్ జిల్లా టీడీపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు మరియు సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత పత్తి హిమ బిందుని కలిసి వీర మహిళ హీరమ్మ ఆరోగ్య విషయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆరికేరి జీవన్ కుమార్, రవితేజ, ఫిరోజ్, సురేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

### అధినేత పవన్ కళ్యాణ్ కష్టానికి తగ్గ ఫలితం దక్కింది..



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గత దశాబ్ద కాలానికి పైగా పడ్డ కష్టానికి ఫలితం దక్కింది. నీతి నిజాయితీ, చిత్తశుద్ధితో రాజకీయాల్లో రాణిస్తున్న ఆయన ఓటమిని లెక్కచేయకుండా జన సైనికులను పోరుబాట పట్టించారు. నాటి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో జనసేన పాత్ర గణనీయమైంది. పవన్ కళ్యాణ్ నిబద్ధత పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. నేడు ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపునిస్తూ గాజు గ్లాస్ గుర్తును శాశ్వతంగా కేటాయించింది అంటే అది తమ అధినేత పవన్ కళ్యాణ్ కష్టానికి తగ్గ ఫలితమే అని టిసి వరుణ్ పునరుద్ఘాటించారు.

**టి సి వరుణ్,**
**అహుడ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు**

### ఎన్నికల సంఘం నిర్ణయం శుభపరిణామం..



జనసేన పార్టీని గుర్తింపు పొందిన పార్టీగా ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం శుభ పరిణామం. నిజాయితీగల నాయకత్వానికి నిలువుటద్దమైన పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి ద్వారానే ఇది సాధ్యమైంది. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ.. జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తాం. ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలన పట్ల ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీగల నాయకుని మార్గదర్శకంలో పనిచేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. పవన్ కళ్యాణ్ సారాధ్యంలో భవిష్యత్తులో జనసేన పార్టీ మరింత పటిష్టమవుతుందనడంలో సందేహం లేదని చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు.

**చిలకం మధుసూదన్ రెడ్డి,**
**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

### పార్టీ క్షేత్రస్థాయి నిర్మాణానికి పునరంకితమవుతాం..



ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపునిస్తూ తీసుకున్న నిర్ణయం జనసేనలో మరింత ఉత్సాహాన్ని నింపింది. గత దశాబ్దానికి పైగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నడిపిన రాజకీయ సమరం ఎంతో స్ఫూర్తిదాయకం. అలాంటి పోరాట పటిమగల నాయకత్వంలో పనిచేయడం ద్వారా ఎంతోమంది సామాన్య జన సైనికులు నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకున్నారు. ఇక క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి తమ అధినేత పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు.

**పత్తి చంద్రశేఖర్,**
**జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి**

## ఎన్నికల సంఘం నిర్ణయంతో జనసేనలో మరింత ఉత్సాహం..

**అధినేత పవన్ కళ్యాణ్ కష్టానికి తగ్గ ఫలితం దక్కింది... జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్..**

**ఎన్నికల సంఘం నిర్ణయం శుభపరిణామం.. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**పార్టీ క్షేత్రస్థాయి నిర్మాణానికి పునరంకితమవుతాం.. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**




# రిజిస్ట్రేషన్ టు రికగ్నైజేషన్..

**శాశ్వతంగా గాజు గ్లాస్ గుర్తు జనసేనకు కేటాయింపు..**

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి**

చనిపోవడానికైనా సిద్ధపడతాను గాని.. వెన్ను చూపనని సుస్పష్టం చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ రణరంగంలో చేసిన యుద్ధం చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది. ఎన్నో అనుమానాలు.. మరెన్నో అవమానాలు.. అంతకుమించి కృంగదీసే ఓటమి..

ఇలా ఎన్నిటినో దిగ మింగిన పవన్ కళ్యాణ్ ఏనాడు స్థితి ప్రజ్ఞతను వీడలేదు. అప్పటి అధికార వైసిపి పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన ఎక్కడ తగ్గలేదు. స్ఫూర్తిదాయకమైన పోరాట స్ఫూర్తితో జన సైనికులకు మార్గదర్శకం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ చూపిన తెగువ తెలుగు ప్రజల్ని ఆయన వైపు తిరిగేలా చేసింది. 2014 లో జనసేన పార్టీని రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ ఆ ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఘోర పరాజయాన్ని చవిచూశారు.

అయితే 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం సాధించడం తో పాటు 8 శాతానికి పైగా ఓటు బ్యాంక్ సాధించారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీని రిజిస్ట్రేషన్ పార్టీగా మాత్రమే కాకుండా రికగ్నైజేషన్ ఇస్తూ ఆ పార్టీకి శాశ్వతంగా గాజు గ్లాసు గుర్తును కేటాయించింది. దీంతో జనసేన నాయకులు కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన నాయకులు ఇది తమ అధినేత పవన్ కళ్యాణ్ సాధించిన ఘనవిజయమని సంబరాలు జరుపుకుంటున్నారు.

### ఆడపిల్లలను పుట్టనిద్దాం..
## బతకనిద్దాం.. ఎదగనిద్దాం..

**డాక్టర్ జి హేమలత**

**నేడు శారద స్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆడపిల్లలను పుట్టనిద్దాం బతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం.. ఇది ప్రతి పౌరుడి నినాదం కావాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. హేమలత పిలుపునిచ్చారు. బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు అనంతపురం శారద మున్సిపల్ స్కూల్లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ.. ప్రతి ఒకరి జీవితంలో బాల్యం అనేది ఎంతో ఆనందమైనది, అందమైనది ముఖ్యమైనది. ఆటపాటలు, చదువు సంధ్యలతో మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకుంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకునే సమయమిది. జీవిత ప్రారంభ దశలో ఉన్న బాలికలు అందరికీ జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుభాశీస్సులు తెలిపారు. భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన కల్పించడానికి ఈ జాతీయ బాలిక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన మనము జరుపుకుంటున్నాము. మనదేశంలో తొలిసారిగా జాతీయ బాలిక దినోత్సవం జనవరి 24, 2008వ సంవత్సరంలో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. ప్రధానంగా భారతదేశంలో బాలికల హక్కులు, సంరక్షణ, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదలపై అవగాహన కల్పించడం. బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను ఎత్తిచూపడం, బాలికలకు అవకాశాలు కల్పించడం, బాలికలకు మానవ హక్కులు కల్పించడం, బాలికల ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం, బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం లాంటి ప్రధాన లక్ష్యాలుగా జాతీయ బాలిక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

## ఏపీ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులుఘ నంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాణిజ్య పన్నులశాఖ, ఆర్థిక శాఖ మంత్రి శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా పుట్టినరోజు జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి ప్రజలకు అందించడం జరిగినది, తెదేపా నాయకులు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి, రాష్ట్ర యువత భవిష్యత్తును కాపాడేందుకు కంకణం కట్టుకుని, దుర్మార్గుల పాలనను పాదయాత్రతో తెలుగుదేశం పార్టీని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిపించి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం ఎంతో కష్టపడిన యువ నాయకుడు అని వారు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను సస్యశ్యామలం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ఆయనకు కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల ప్రజా ప్రతినిధులు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయ ప్రకాష్ గౌడ్, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఓబుళపతి, కమ్మూరు భాష, అరవకూరు పుట్ట నరేష్, కేజీబీవీ స్కూల్ కమిటీ చైర్మన్ పరంధామ, జయపురం మర్రి స్వామి, కడదరకుంట వడ్డే తిమ్మప్ప, గంటముక్కల రమేష్, చోళ సముద్రం వన్నూరప్ప, ముట్టాల అక్కలప్ప, అంకె బీమా, కదిరెప్ప గారి వెంకటేశులు, జయపురం సంగప్ప, కూడేరు డీలర్ రామలింగ, బొమ్మినేని చంద్ర, రమేష్, మరుట్ల సురేష్, అరవకూరు విజయ్, చోళ సముద్రం రాజేష్, కుంటన్న, రామంజి, అశోక్, మల్లీ, రమేషు ఆంజనేయులు వీరితో పాటు పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలోని అధికారులందరూ
# క్రమశిక్షణతో పని చేయాలి

### జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటీ జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురము మేజర్ న్యూస్:** జిల్లాలోని అధికారులందరూ క్రమశిక్షణతో పని చేయాలని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కౌమార సాధికారత మరియు బాల్య వివాహాల నివారణపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ శక్తి , కిషోరి వికాసంలో భాగంగా అనంత బాలికల స్వీయ రక్షణా కార్యక్రమంలో జిల్లాలోని 100 పాఠశాలలో సుమారు 50 వేల మంది బాలికలు స్వయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత మరియు ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను రెండో ఫేస్ ఈరోజు నుండి మొదలుపెట్టడం జరిగిందన్నారు. అందులో కౌమార బాలికలకు సంబంధించి యూనిసెఫ్ వారు రూపొందించి జిల్లాలకు పంపిన పుస్తకాలను ఇలాంటి అవగాహన కార్యక్రమాలలోని పిల్లలకు తెలియజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించి జూలై 2023 నుండి ప్రస్తుతం వరకు 544 కేసులు వచ్చాయని, వాటిలో 534 నిరోధించబడ్డాయని, 10 కేసులలో ఎఫ్ఐఆర్ చేయడమైనదని, దీనికి సంబంధించి 28 మందిని బైండోవర్ చేయవలసి ఉండగా, 24 మందిని మాత్రమే బైండోవర్ చేశారని, మిగతా వారిని ఎందుకు చేయలేదని, వారిని త్వరితగతిన వారిని అదుపులోకి తీసుకోవాలని, అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విలేజ్ లెవెల్ చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను గ్రామస్థాయిలో 15 రోజుల లోపల ఐసిడిఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీనేజ్ వయసులో గర్భాధారణ జరగడం వలన జరిగే అనర్థాలను స్కూలు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన మరికొన్ని పనులను ఎందుకు పూర్తి చేయలేదని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే సమీక్ష సమావేశానికి సంబంధించిన ప్రతి ఒక్క సభ్యులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఇలాంటి పొరపాట్లు చేస్తే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐసిడిఎస్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంఎహెచ్ఓ డా. ఈబి.దేవి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి సూర్య ప్రతాపరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ ఎసిడిఓ వనజాక్షి, డిపిఓ, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిషత్, ఎన్జీవోలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ

### ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్లో భాగంగా రైతులు పండించిన కందులకు మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ధాన్యాన్ని సేకరిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కేంద్రంగా కందుల కొనుగోలు కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ మార్క్ఫెడ్, వ్యవసాయ అధికారులు,తెదేపా నాయకులు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించి, వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.7550లతో రైతుల నుంచి కందులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మార్క్ఫెడ్ మేనేజర్ పెన్నేస్వరి, డిసిఓ అరుణ కుమారి ధాన్యం కొనుగోలులో అనుసరిస్తున్న నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. 12 శాతంలోపు తేమ తప్పనిసరిగా ఉండాలన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా ఖర్చులను రైతులే భరించాలని సూచించారు. రైతులు తమ పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసి ఉండాలని, స్థానిక రైతు సేవా కేంద్రంలో వివరాలను నమోదు చేసిన రైతుల ధాన్యాన్ని కొనుగోలుకు అనుమతిస్తామని తెలిపారు. తమ బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఆధార్ కు అనుసంధానం అయి ఉండాలని గుర్తు చేశారు. అయితే రైతుల నుంచి 12 శాతంలోపు తేమ కలిగి ఉండాలన్న నిబంధనను సవరించాలని సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ దృష్టికి తీసుకెళ్లారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, తమ సమస్యలను ప్రభుత్వంతో చర్చిస్తామని భరోసా ఇచ్చారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన 15 రోజులలోపు డబ్బులు తన ఖాతాలకు జమ చేస్తామని మార్క్ఫెడ్ అధికారులు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్, డిఎల్సిఓ ప్రభాకర్ రెడ్డి, డిఎల్సిఓడి శ్రీనివాసులు, పిఎసిఎస్ సీఈవో గౌస్ మొద్దీన్,తెదేపా నాయకులు విజయ భాస్కర్, దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, ఎం రామాంజనేయులు, నెట్టెం రాంబాబు, సభ్యులు వేల్పుల వాసు, ఎం రామాంజనేయులు, నిరంజన్ గౌడ్, ఏళ్ల తిమ్మప్ప, నరేష్, పెద్దకోట్ల రాజేష్, నిమ్మల ప్రసాద్, శంకర సుదర్శన్, కురుబ రమేష్, ఆటో శీన, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ బెస్త నాగన్న, పిఎసిఎస్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, మండల రైతులు పాల్గొన్నారు.

## తనను తాను రక్షించుకోవడం ఎలా?



**పామిడి. మేజర్ న్యూస్ :** కలెక్టర్ వినోద్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ వినూత్న ఆదేశాల మేరకు వినూత్నంగా ఆలోచించి కౌమార దశలో ఉన్న బాలికల కోసం స్వయంగా రూపొందించిన మిషన్ శక్తి కిషోరి వికాసంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ ఆదర్శ పాఠశాలలోకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లాలోనే ప్రారంభమైందని,ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమం మన జిల్లాలో గాని రాష్ట్రంలో గాని జరగలేదని అన్నారు. బాల బాలికలందరూ కూడా సమాజంలో జరుగుతున్న దారుణాలన్నిటి గురించి అవగాహన కలిగి ఉండాలని వారి స్వీయ రక్షణపై శిక్షణ నేర్చుకుని భవిష్యత్తును ఆనందమయం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. తమను తాము ఎలా రక్షించుకోవాలో ఈ కార్యక్రమంలో నేర్చుకుని ఇంటికి వెళ్ళాక మీ చుట్టుపక్కల వాళ్లకి మీబంధువులకి ఇంట్లో వారికి కూడా మీరు ఇవన్నీ కూడా తెలపాలి నేర్పించాలని తెలుపాలన్నారు. అలాగే కార్యక్రమంలో 50,000 మంది పిల్లలకు 100 పాఠశాలలో ఈ ఇలాంటి కార్యక్రమం రాబోవు నెలలో జరగబోతుందని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ కూడా పాల్గొని పిల్లల హక్కుల గురించి స్వీయ రక్షణ గురించి నేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైసిపి మహిళా అధ్యక్షురాలిగా కలేకుర్తి ఉషారాణి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలుగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి సతీమణి కే ఉషారాణి ఎంపిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేశారు. కలేకుర్తి మాజీ సర్పంచ్ కణేకల్ మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కణేకల్ మండల వైసీపీ సీనియర్ నాయకులు కలేకుర్తి జయరామి రెడ్డి సతీమణి కే.ఉషారాణి ఎంపికకు కృషి చేసినటువంటి రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి కి మరియు అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డిలకు నూతన మహిళ అధ్యక్షురాలు ఉషారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైసిపి అధిష్టానము నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## అంధుల ఆశ్రమంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా.. గురువారం నగరం లోని మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం (అంధుల ఆశ్రమం)లో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఈ అంధుల ఆశ్రమంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే నారా లోకేష్కు ఎల్లవేళలా ఆ తిరుపతి వెంకటేశ్వర స్వామి, విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి.. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అదేవిధంగా మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది రాష్ట్రం అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం నిర్వాహకులు రవికాంత్ రమణ, వెంకటరమణ, వరలక్ష్మి, 6వ డివిజన్ ఇంచార్జ్ రామకృష్ణ, పర్వతయ్య, సుధాకర్, శేఖర్, భాస్కర్, సుబ్బరాయుడు, ఆది, మంజునాథ్, చలపతి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ హెచ్ఎంల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని గిల్డాఫ్ సర్వీసు స్కూల్ ఆవరణం లో గురువారం పిఎస్ హెచ్ఎం ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా డి.గోవింద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.శంకరయ్య, ఆర్థిక కార్యదర్శిగా ఏ.ప్రసన్న గణేష్, వైస్ ప్రెసిడెంట్ గా పి.ఆదినారాయణ, జాయింట్ సెక్రటరీగా సుదర్శన్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిలర్ గా రామాంజనేయు లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పిఎస్ హెచ్ఎం సంఘం క్యాలెండర్లను, డైరీలను ఆర్జెడి శామ్యూల్ ఆవిష్కరించి పిఎస్ హెచ్ ఎం లకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

## – మండల కన్వీనర్ రాజశేఖర్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కై ఉపాధి కల్పనలో భాగంగా (సబ్సిడీ) రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తుంది. ముఖ్యంగా బిసి, ఈ బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అర్హులైన యువతి, యువకులకు ఆర్థిక స్వాంతన చేకూర్చేలా వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సాహకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. నల్లచెరువు మండలంలోని అర్హులైన లబ్ధిదారులు సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా అగ్రవర్ణాలకు అండగా బడుగు బలహీన వర్గాలకు సైతం అండగా ఆర్థిక తోడ్పాటు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో సబ్సిడీలో రుణాలు మంజూరు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

# అగళిలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం టిడిపి అభిమానులు పార్టీ శ్రేణులు వందలాది మంది చేరుకొని టిడిపి జాతీయ కార్యదర్శి,ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక సంచలనం అని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి సర్వనాశనమైందని లోకేష్ బాబు గాడిలో పెడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసమే లోకేష్ బాబు కష్టపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ మాజీ సర్పంచ్ రవికుమార్, మాజీ కన్వీనర్ షౌకత్, శివప్ప, టీపుడి రాజన్న, రియల్టర్ కరియన్న,మంజునాథ్ మారుతి, నంజ నాగరాజు, శివరామరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో నార్పల మండల సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు,యువ నాయకులు ఆకుల బాబు,ఆకుల కిషోర్,ఆకుల తేజ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వయోజన విద్యా సామగ్రి అందజేత

తనకల్లు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం వయోజన విద్య అభ్యసించేందుకు వాలంటరీలకు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య సూపర్వైజర్ సుధాకర్ మాట్లాడుతూ అందరికీ విద్యాభ్యాసం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడి చదువు రాని, చదువు మానేసిన స్త్రీ, పురుషులకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వాలంటీర్లకు విద్యా సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపిఎం జయంతి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# టిడిపి కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

## – కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** తమ అభిమాన నేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారా లోకేష్ యువ గళం పేరిట చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన ఎన్నో అనుభవాలు నేడు పరిపాలనకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. యువ నాయకత్వాన్ని బలపరుస్తూ.. ఆయన నింపుతున్న స్ఫూర్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో కలవడంలో నారా లోకేష్ పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, ఏపి రాష్ట్ర కార్యదర్శులు జి. అదెన్న, తలారి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గౌస్ మోద్దీన్, జిల్లా మీడియా ఇంచార్జ్ కూచి హరి, పార్టీ నాయకులు సరిపుటి రమణ, కోనంకి గంగారం, కురుబ నారాయణస్వామి, పోతుల లక్ష్మీనరసింహులు, దళవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళా రాష్ట్ర నాయకులు విశాలాక్షి, స్వప్న, సంగా తేజస్విని, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి, డాక్టర్. నాగరాజు, సాయినాథ్, డాక్టర్. నాగిరెడ్డి, ప్రీతి మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒరిస్సా లోని కటక్ పట్టణంలో జనవరి 23 వ తేదీ 1897 వ సంవత్సరము లో శ్రీ జానకినాథ్ బోస్, ప్రభాబాతి బోస్ దంపతులకు జన్మించారు. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలో సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనసారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు. ఇలా భారతదేశంనుండి ఆఫ్ఘనిస్తాన్, అక్కడినుండి రష్యా, అక్కడినుండి ఇటలీ మీదుగా జర్మనీ చేరుకొన్న బోస్ జర్మనుల సహకారంతో ఆజాద్ హింద్ రేడియో మొదలుపెట్టి ప్రసారాలు మొదలుపెట్టాడు. బెర్లిన్‌లో స్వతంత్ర గ్రీన్ గ్లోరీ పేరుతో ఒక పాఠశాల స్థాపించాడు. ఉత్తర ఆఫ్రికాలో బ్రిటిష్ సైన్యంలో భాగంగా ఉండి, అగ్రరాజ్యాలకు బందీలైన 4500 భారతీయ సైనికులతో ఇండియన్ లెజియన్ ప్రారంభించాడు. మిలిటరీ నుంచి వ్యతిరేకత ఎదురైనా బోస్ అజాద్ హింద్ విప్లవాన్ని సమర్థించుకోవడాన్ని మానలేదన్నారు. జులై 4, 1944 సంవత్సరము లో బర్మాలో భారత జాతీయ సైన్యం పాల్గొన్న



ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ఉత్తేజ పూరితమైనవి. వీటిలో చాలా ప్రసిద్ధి గాంచింది.

**“మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను**

ఈ ర్యాలీలో భారత ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని పిలుపునిచ్చాడు. హిందీలో సాగిన ఈ ప్రసంగం ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. ఈ సైన్యంలోని దళాలు ఆజాద్ హింద్ ప్రభుత్వాధీనంలో ఉండేవి. ఈ ప్రభుత్వం తానే స్వంతంగా కరెన్సీ, తపాలా బిళ్ళలు, న్యాయ, పౌర నియమాలను రూపొందించింది. దీన్ని అగ్ర రాజ్యాలైన జర్మనీ, జపాన్, ఇటలీ, , థాయ్‌లాండ్, బర్మాలాంటి దేశాలు కూడా ఆమోదించాయి. అధికారికంగా ప్రకటించిన దాని ప్రకారం బోస్ ఆగష్టు 18, 1945లో తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో మరణించాడు. కానీ ఆయన పార్థివ దేహం మాత్రం కనుగొనబడలేదు. ఈ విధంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ బాల్యం, విద్యాబ్యాసం, స్వాతంత్ర సమరయోధుడుగా మన దేశానికి ఒక మంచి పేరు తీసుకొని వచ్చారని విద్యార్థిని విద్యార్థులకి కళాశాల అసోసియేట్ డీన్ తెలియజేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో రక్తదాన శిబిరం..

## – ఎమ్మెల్యే సురేంద్రబాబు నేతృత్వంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమ్మిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 391 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తదాన నిధి కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున ఆపదలో ఉన్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా ప్రతి



కార్యక్రమంలో ఇలాంటి సేవా దృక్పథాన్ని భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి విభాగం టెక్నీషియన్ మురళి, స్టాఫ్ నర్స్ జానకి పాల్గొన్నారు.





# నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆలం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

నార్పల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గం నార్పల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, విద్య,ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం కూరగానిపల్లి చెన్నకేశవ ఆశ్రమం నందు వృద్దులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.సత్యసాయి అనాథ ఆశ్రమం నందు చిన్నపిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందించి అన్నదానం చేసారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని



తెలిపారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా ఉంటూ నారా లోకేష్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ విద్యార్థి చరణ్ ఆత్మహత్య

- ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న నారాయణ కళాశాల
- నారాయణ కళాశాలను సీజ్ చేయాలి
- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల వద్ద ధర్నా - రూరల్ డీఎస్పీకి వినతి





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగర శివారులోని సోముల దొడ్డి దగ్గర ఉన్న నారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్‌లో గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి (బత్తలపల్లి మండలానికి చెందిన విద్యార్థి) కళాశాలలోని మూడవ అంతస్తు నుంచి దూకి మరణించారు. ఈ మరణానికి కారణమైన నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాలను సీజ్ చేయాలని కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సం దర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. నారాయణ జూనియర్ కళాశాలలో చరణ్ అనే విద్యార్థి ఫీజు కట్టలేదని దాదాపు అర్ధగం ట పాటు బయట నిలబెట్టి మరి లోపలికి పిలుచుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థి తండ్రి కూడా కళాశాల యాజమా న్యాల నిర్లక్ష్యం వల్లే మా కొడుకు ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగిందని మీడియా ముఖ్యంగా తెలిపారు. కళాశాలలో సంక్రాంతి సెలవుల అనంతరం కళాశాలకు వస్తున్న విద్యార్థులు పూర్తి ఫీజు చెల్లిస్తేనే లోపలికి అనుమతిస్తామని, ఫీజు చెల్లించకపోతే బయటే ఉండాలని విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నాయ న్నారు. కనీసం 5, 10 వేల రూపాయలు పెండిరగ్ ఉన్నప్పటికీ.. పది రోజులు ట్కెం ఇవ్వండని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుం టున్నప్పటికీ కళాశాల యాజమాన్యాలు కనిక రించడం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు ఏమాత్రం కూడా వసూలు చేయకుండా లక్షల రూపంలో ఫీజుల దోపిడీ చేస్తున్నాయని, ఆ దోపిడిని అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. లక్షల రూపాయలు ఫీజులు తల్లితండ్రులు కడుతున్నప్పటికీ కనీసం పది రోజుల సమయం ఇవ్వకుండా విద్యార్థులను అందరి ముందు అడుగుతూ ఉంటే విద్యార్థులు అవమానానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ ఘటనపై అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. సంఘటనపై కళాశాలలోని విద్యార్థులతో, తల్లితండ్రులతో విచారణ జరిపించి తక్షణమే నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్, ఏఐఎస్‌బీ జిల్లా కార్యదర్శి పృథ్వీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వీఎన్ఐవీ రాష్ట్ర కార్యదర్శి వినోద్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సిద్దు, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు సాకే హరి, ఓసి విద్యార్థి సంఘం నాయకులు బుర్ర జయవర్ధన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, మంజునాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు, నాయకులు గిరి పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన బీసీ నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికయినా కొనకొండ్ల రాజేష్ ని శింగనమల టిడిపి నాయకులు, బీసీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగపు అధ్యక్షులు పట్నం నాగేష్,టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్,తెలుగు యువత అధికార ప్రతినిధి బ్యాళ్ళ సుదర్శన్,పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురామ్ ,శింగనమల కురుబ సంఘం అధ్యక్షులు మంకేనా నాగేంద్ర,గౌరవ అధ్యక్షులు అట్టే చలపతి, బికేయస్ బిల్లే నారాయణ స్వామి, కాయల రమణ యాదవ్, బండి దైవయత్నం, బోయ నరసింహులు, కలుగురి కిరణ్, దూదేకుల కుళ్లాయప్ప, బోయ పెద్దన్న, ఎస్సీ సెల్ పెద్దన్న, నేలపాల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కర్తవ్య బోధ్ దివస్ కార్యక్రమం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా జిల్లాలో వివిధ ఉన్నత,ప్రాథమిక, మరియు ప్రాథమికోన్నత పాఠశాలలలో అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. జయంతి ఉత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఆపస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి ఆశయాలను వారి యొక్క పోరాట స్ఫూర్తిని,దేశభక్తి , నేటి యువతకు మార్గదర్శకం కావాలని నేటి పిల్లలే రేపటి పౌరులు కావున విద్యార్థి దశ నుండే దేశభక్తిని , నైతిక విలువలను,పెద్దలపట్ల గౌరవం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్ )అనంతపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పి. శివ ప్రసాద్ నాయుడు మరియు హర్షవర్ధన్,మల్లికార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి ఆదిశేషు,జిల్లా కార్యవర్గ సభ్యులు వీర ఓబులు మరియు కృష్ణయ్య, సుదర్శన్ రెడ్డి, ఆదిమూర్తి తదితరులు పాల్గొని నేతాజీ గారి సాహసాలను , ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు.

## విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్

- మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అనాథ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు
- వృద్దల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడుతున్న మంచి మనసున్న వ్యక్తి మంత్రి నారా లోకేష్ అని తెలుగుమహిళా నాయకురాలు చరిత తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని అనంతపురం నగరంలోని బెరాక అనాథాశ్రమం నందు తెలుగు మహిళ నాయకురాలు చరిత ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ నాయకురాలు చరిత మాట్లాడుతూ నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఈ అనాథ ఆశ్రమంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నారా లోకేష్ కు ఎల్లవేళలా దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది రాష్ట్రం అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త అంజి తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ రైతాంగానికి కృష్ణా జలాలే శరణ్యం

**- నీటి కోటాలో సక్రమ పద్ధతులు పాటించకపోతే ఎడారి పరిస్థితులు - హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కులకు పెంచాలి**

**- లైనింగ్ పనులు ఆపేదాక సమిష్టి పోరాటం చేద్దాం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాయలసీమ రైతాంగానికి కృష్ణ జాలాలే శరణ్యమని, నీటి వాటా కోటాలో సక్రమ పద్ధతులు పాటించకపోతే భవిష్యత్తులో రాయలసీమ ఎడారిగా మారబోతుందని, రైతాంగానికి తీవ్ర నష్టానికి కారణమైన జీఓ నెం. 404,405లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ డిమాండు చేశారు. గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతపురం ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పలు రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ రాయలసీమ నాలుగు జిల్లాల కరువు నుండి విముక్తి కలగాలంటే హంద్రీనీవా ద్వారా అందించే కృష్ణ జలాలే శరణమని జగదీష్ తెలిపారు. 1987లో నాటి ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు ప్రాజెక్టుని ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి కొనసాగించారన్నారు. అయితే రాయలసీమలోని 6.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రభుత్వాలు సీత కళ్ళు వేస్తున్నాయన్నారు. నీటి సామర్థ్యం కలిగిన కాలువలను తవ్వాలని రెండో దశలో లైనింగ్ పనులు ఆపాలని ఆయన ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. 40 ఏళ్లుగా కాలువ పనులు పూర్తి కాకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రతి



ఎన్నికల్లో హామీలను గుప్పిస్తున్నారే తప్ప చేసింది శూన్యమన్నారు. నాలుగు జిల్లాల ప్రజా ప్రతిధులు ముఖ్య మంత్రుల దగ్గర ప్రస్తావించి రైతాంగానికి న్యాయం చేయడం విఫలం చెందారని కనీసం పిల్ల కాలువలను తవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 3500 క్యూసెక్కుల సామర్థ్యంతో జీడిపల్లి రిజర్వాయర్ వరకు తీసుకువస్తామని రైతులకు గట్టి హామి ఇచ్చారు ఎందుకు నిధులు విడుదల చేయించలేక పోయారని జగదీష్ ప్రశ్నించారు. లైనింగ్ పనులు చేపడితే భూగర్భ జలాలు అడుగంటిపోతాయని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంఘాలు రైతులు పోరాటాలు చేస్తే తప్ప ప్రభుత్వాలు దిగి రావన్నారు. అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ గోదావరి జలాలను క్రిష్ణా నదికి మళ్లించేందుకు చేపట్టిన పట్టిసీమను 8 నెలలకే పూర్తీ చేశారు. హంద్రీనీవా పనులు ప్రారంభించి నేటికి 40సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పూర్తీ కాకపోవడం సిగ్గు చేటన్నారు. హంద్రీనీవా రెండో దశలో భాగంగా కాంక్రీట్ పనులు చేపడతామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదే చేపడితే భూగర్భ జలాలను రైతులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. రాయలసీమ వ్యాప్తంగా ప్రజా ఆందోళన వస్తే తప్ప ముఖ్యమంత్రి స్పందించే అవకాశం లేదన్నారు. వంద టీఎంసీల సాధన కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయని నికరజాలాల సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయాల్సి వస్తుందని జాఫర్ గుర్తు చేశారు. శ్రీసత్య సాయి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ హంద్రీనీవా దీర్ఘ కాలిక సమస్యగా మారిందని ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చెప్పిన విషయాలు అధికారము చేజిక్కించుకున్న అనంతరము గుర్తుకు రాకపోవడం విడ్డూరంగా వుందన్నారు. రాయలసీమ ప్రాంత రైతులు అనేక రూపాలలో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఆశించినంత ప్రయోజనాలు రైతులకు అందకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలు తీర్మానాలను ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జె.రాజారెడ్డి.ఒపిడిఆర్ రాష్ట్ర నాయకులు రాంకుమార్ రెడ్డి ప్రవేశ పెట్టారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటమయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడు, అనంతపురం కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, సిపిఎం రైతు సంఘం నాయకులు చంద్రశేఖరరెడ్డి, సిపిఐ ఎం ఎల్ నాయకులు నాగరాజు, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి నాయకులు చంద్ర శేఖర్ జిల్లా రైతు సంఘం నాయకులు పి రామకృష్ణ,%% నారాయణస్వామి, మహదేవ్ ,కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రామకృష్ణ, వెంకటరాముడు, రాము,ఏఐటీయూసీ చిరంజీవి, కృష్ణుడు, పద్మావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యాక్సిడెంట్ కేసు వివరాలు
# ఐరాడా.యాప్‌లో నమోదు చేయాలి
**- డియంహెచ్ఓ ఈ బి దేవి**




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జిల్లాలో గుర్తించబడిన డా.ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్ కు మరియు డేటా ఎంటర్ ఆపరేటర్స్ కు "ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ " కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ సోమలా నాయక్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా లో ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న ఆసుపత్రుల డాక్టర్స్ యాక్సిడెంట్ లో గాయపడి ఆసుపత్రికి వచ్చిన ప్రతి వ్యక్తిని అడ్మిట్ చేసుకొని వారి పరిధిలో ఉన్న వైద్యం అందించాలని అలాగే అవసరాన్ని బట్టి మెరుగైన వైద్యం కోసం అన్ని వసతులు ఉన్న ఆసుపత్రులకు రెఫర్ చేయాలని , ఆక్సిడెంట్ కి గురైన వారి పూర్తి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సోమ్లా నాయక్ విధివిధానాలు, ఆసుపత్రిలో అమలుపరచవలసిన అన్ని ప్రోటోకాల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డెమో త్యాగరాజ్, ఆరోగ్య భోధన అధికారి గంగాధర్, హెల్త్ ఏడుటర్ వెంకటేష్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి ,శ్రీకాంత్ వివిధ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రైవర్ మోహన్‌ను పరామర్శించిన మేయర్ వసీం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ వాహన వ్యక్తిగత డ్రైవర్ మోహన్ ను గురువారం మేయర్ మహమ్మద్ వసీం సలీం పరామర్శించారు. అనారోగ్యంతో డ్రైవర్ మోహన్ బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మేయర్ వెంట డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,రహంతుల్లా, ఇషాక్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం తెదేపా మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణం లోని తెదేపా పార్టీ కార్యాలయం వద్ద ఆయన జన్మదిన వేడుకలలో భాగంగా తొలుతగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న మరియు నాయకులు కలిసి కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ ను నాయకులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షులుగా
# కె.వి.చలపతి నియామకం



హిందూపురం మేజర్ న్యూస్:- రాష్ట్ర కురువ సంఘం, కుల పెద్దల ఆధ్వర్యంలో గురువారం మదనపల్లిలో కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురవ సంఘం నాయకులు హిందూపురం బిజెపి నాయకులు కె.వి. చలపతి ని రాష్ట్ర కురవ సంఘం ఉపాధ్యక్షులుగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ కుల పెద్దలు నాయకులు నాపై నమ్మకం ఉంచి ఇలాంటి గురుతర బాధ్యతలను నాకు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. అదేవిధంగా కురువ కుల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా నా జన్మదినం రోజున ఇలాంటి గౌరవప్రదమైన పదవిని అలంకరించడం నాకు ఎంతో ఆనందఎన్ని కలిగించిందన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఇంట్లో ఉరేసు కుని వ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన మండలంలోని కృష్ణాపురంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కట్టుబడి సుందర్రాజు 43 అనే వ్యక్తి ఓ ప్రైవేటు పాఠశాల డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. భార్య మతిస్థిమితం కోల్పోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా నారాయణ కళాశాలలు

**- చదువు పేరుతో ఒత్తిడి, ఫీజుల పేరుతో వేధింపులు**

**- నారాయణ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి**

**- వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నారాయణ కళాశాలలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలియంగా మారుతున్నాయని, ఇందుకు ఆ కళాశాల యాజమాన్యం ఒత్తిడిలు, వేధింపులే కారణమని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. నగర సమీపంలోని సోమలదొడ్డి వద్ద ఉన్న నారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బత్తలపల్లి మండలానికి చెందిన చరణ్ అనే విద్యార్థి గురువారం హాస్టల్ బిల్డింగ్ మూడో ఫ్లోర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఆ తరువాత ఎవరికి సమాచారం ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం వారే మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి ,అక్కడ రక్తపు మరకలను సైతం , క్లీనింగ్ లిక్విడ్లతో క్లీన్ చేసి విద్యార్థి మృతికి ఆధారాలు లేకుండా చేసిన నారాయణ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టకుండా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏమి పట్టనట్టు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రోత్సహిస్తూ పేద మధ్య తరగతి వర్గాల ధనార్జన ధ్యేయంగా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫీసును సైతం మంత్రి నారాయణ కళాశాలకు సంబంధించిన వారికి అప్పజెప్పడం ఏమిటని ప్రశ్నించారు. నారాయణ కళాశాలపై కేసు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని పోరాటం చేస్తామని తెలిపారు.

## 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన




పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని పలు ప్రాంతాలలో సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేసి రోజు కూలి 400 పెంచాలని, సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, దళితులకు స్మశాన స్థలాలకు భూమి కేటాయించాలని, జిల్లా కేంద్రమైన పుట్టపర్తి చుట్టుపక్కల కబ్జాకు గురవుతున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ఈనెల 28న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తామన్నారు. అందుకు సంబంధించి గురువారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వ్యవసాయ కార్మిక సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. 27వ తేదీ వరకు గ్రామాల సామాజిక సర్వే చేపట్టడం జరుగుతుందని, సమస్యలపై 28వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటేశులు, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలులో కంటిపరీక్షలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండల పరిధిలోని జిల్లా జైలులో పర్యవేక్షణాధికారి షఫీ ఉర్ రహమాన్ ఆధ్వర్యంలో అక్బర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సిబ్బంది ముద్దాయిలకు, సిబ్బందికి గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఇ బి. దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, విచ్చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించినారు. మహిళా ఖైదీల సౌకర్యార్థం జిల్లాజైలుకు ప్రతివారం మహిళా డాక్టర్ ను పంపించి వైద్యం అందిస్తామని, జైలులో నిర్వహించే వైద్యశిబిరాలకు ఆరోగ్యశాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియచేసారు. జైలులో ఉన్న 201 ఆడ,మగ ఖైదీలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైలర్ లు టి.వసంతకుమార్, నాగరాజు, హరీష్, డిప్యూటీ జైలర్, అక్బర్ కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**- ప్రధాన కూడలి లో 10 కేజీల కేక్ కట్ చేసిన తెదేపా నాయకులు, అభిమానులు అనంతరం పలు సేవా కార్యక్రమాలు**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురు వారం మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నల్లమాడ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బాణసంచా కాలుస్తూ, పది కేజీల భారీ కేక్ ను కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తూ ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న లక్ష్యంగా నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని తెలియ జేశారు. విజన్ ఉన్న యువ నేత సారథ్యం లోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. యువగళంలో 3250 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను గుర్తించి, ప్రజలను చైతన్య వంతులు చేశారని పేర్కొన్నారు. నాడు యువగళంలో ప్రజలకు ఇచ్చిన హామీలను టిడిపి అధికారంలోకి వచ్చి మంత్రిగా హామీలు నెరవేరుస్తున్న గొప్ప యువ నాయకుడు అని అభివందించారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కన్వీనర్ మైలే శంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, పులగం పల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎర్ర వంక పల్లి యూత్ నాయకులు ప్రసాద్ రెడ్డి, నరసింహులు, డీలర్ శంకర, మైనార్టీ యూత్ నాయకుల అశ్వక్ ఖాన్, పూల రామయ్య, మంజునాథ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుకు ఎన్నిక



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఈ నెల 26 నా ఢిల్లీలో జరుగు గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు నల్లచెరువు మేజర్ పంచాయతీ పంచరత్నమ్మకు దక్కడం హర్షనియమని శ్రీ సత్య సాయి జిల్లాలో పలు పర్మిట్లలో పంచాయతీలో చేసిన పలు సేవలు స్వచ్ఛ కార్యక్రమాలు అభివృద్ధి పనులు ఆధారంగా జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎన్నికయ్యారని కదిరి డి ఎల్ డి ఓ అంజనప్ప తెలిపారు. గురువారం సచివాలయం ఒకటి యందు పాత్రికేయులు సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని వెల్లడించారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తో మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు స్వచ్ఛభారత్ లాంటి పనుల నిర్వహణలో మండలం ముందు స్థాయిలో ఉన్నదని ఇందుకు స్వచ్ఛ భారత్ శ్రామికుల సేవ ఎనలేనిది జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు మన మండలానికి రావడం ఆనందదాయకమన్నారు. ఈ ఓ ఆర్ డి శకుంతల మాట్లాడుతూ మన మండలానికి ఈ స్థాయిలో అవార్డు లభించడం మహిళలకు పెద్దపీట వేసినట్లు ఈ అవార్డుతో ఇంకా స్ఫూర్తిదాయకంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆమె ఆశించారు. సర్పంచ్ పంచరత్నమ్మ మాట్లాడుతూ అధికారులు, ప్రజలు పంచాయతీని దగ్గరుండి ముందుకు నడపడంలో ఎంతో సహకరించారని ఈ అవార్డు పొందడం చాలా ఆనందదాయకమని ప్రజలకు రుణపడి ఉంటాను అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద సహజ పద్ధతిలో వర్మి కంపోస్టు కొరకై దాదాపు 150 కేజీల వానపాములను అధికారులు చేతుల మీదుగా వదలడం జరిగింది. కార్యక్రమంలో కార్యదర్శిలు నరేష్ కుమార్, నరసింహులు, సచివాలయ సిబ్బంది నూరు, ఎంపీడీవో కార్యదర్శి సిబ్బంది బాలాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మడకశిరలోని సాయి ఫ్రెష్ వే సూపర్ మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెస్ రాజు..



మడకశిర మేజర్ న్యూస్:అనునిత్యం పేద ప్రజల కోసం పాటుపడే గొప్ప మహానుభావుడైన మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు గురువారం రోజు సాయంత్రం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సందర్శనలో భాగంగా మడకశిర పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు గల సాయి ఫ్రెష్ వే సూపర్ మార్కెట్ను సందర్శించి మార్కెట్ యజమానులు రాజు నవీన్ లను ఆప్యాయతతో పలకరించి వారితో వ్యాపార మరియు సరుకు నాణ్యత విషయాలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఎలాంటి తారతమ్యం లేకుండా సూపర్ మార్కెట్లో పనిచేసే సిబ్బందిని పలకరించి వారితో పలు విషయాలు ఉత్సాహంగా అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రాజుతో పాటు పలువురు పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పామిడి. మేజర్ న్యూస్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ 42వ పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం పామిడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పాదయాత్రలో 3200 కిలోమీటర్లు నడిచి రాష్ట్రంలోని అడుగడుగునా సమస్యలు తెలుసుకుంటూ అధికారం వచ్చినాక కచ్చితంగా వాటిని తీరుస్తామని అప్పట్లో హామీ ఇచ్చి ఎప్పుడు గెలవని మంగళగిరి నియోజకవర్గంలో శపథంగా తీసుకొని మంగళగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇచ్చారని రాబోయే కాలంలో నారా లోకేష్ బాబు మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పివికేకే ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు - 11 మంది ఎంపిక

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్థానిక రుద్రంపేట పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో నేడు టోరే టెక్స్ టైల్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి ఎన్ ఎస్ వైభవ్ మాట్లాడుతూ.. నేడు పి వి కే కే ఐ టి పాలిటెక్నిక్ కళాశాల యొక్క ఈ ఈ ఈ , మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు ఈ నియామకాలు నిర్వహించబడినాయని, వీటిలో అన్ని రైండ్స్ తరువాత చివరిగా 11 మంది పి వి కే కే ఐ టి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపిక అయ్యారని, వీరిని శ్రీ సిటీ, తిరుపతిలో జూనియర్ సపోర్టింగ్ ఇంజనీర్లుగా నియమిస్తారని, వార్షికాదాయం 2.09 లక్షలు ఉంటుందని తెలియజేశారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థులు బలమైన సాంకేతిక నైపుణ్యాలతో ముందుకు రావడమే ఈ విజయానికి కారణం. ఇవే అవకాశాలు వారికి మంచి భవిష్యత్‌కు దారి చూపుతాయి అని, పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థికి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తూ, వారు ఉద్యోగ మార్కెట్లో పోటీ పడేలా సిద్ధం చేస్తున్నాం" అని



ఆయన పేర్కొన్నారు. కళాశాల ట్రెజరర్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి జీవితం లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించి వారికి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి మరియు సొసైటీ ప్రాంగణ నియామకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలిసిన పావగడ ఎమ్మెల్యే..

రామగిరి మేజర్ న్యూస్: కర్ణాటక రాష్ట్రం, తుముకూరు జిల్లా, పావగడ ఎమ్మెల్యే శ్రీ వెంకటేష్ , కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ వెంకటరమణప్ప గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను వెంకటాపురంలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటాపురంలోని పరిటాల ఘాట్ ను సందర్శించి, కీ శే పరిటాల రవీంద్ర ఘన నివాళులు అర్పించడం జరిగింది. కర్ణాటక ఎమ్మెల్యే వెంకటేష్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర అంటేనే మంచికి మారుపేరని ఆయన మరణించి 20 సంవత్సరాలు అయినా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నత వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు.

# రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి





### - ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు

తాడిపత్రి మేజర్ న్యూస్: రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి అని అనంతపురం జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు అన్నారు. గురువారం 36 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా మండలంలోని భోగసముద్రం గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలు, డ్రైవర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు పాల్గొన్నారు.డ్రైవర్లకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లపై డ్రైవర్లు వాహనాలు నడుపు సమయంలో మద్యం సేవించి గాని, అతివేగంగా వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని వారికి తెలియజేశారు. అలాగేరోడ్డు భద్రతపై, హిట్ అండ్ రన్ కేసుల్లో కాంపెన్సేషన్ స్కీమ్ గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం టెక్ కళాశాల నందు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపడం, అతి వేగంగా డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం చాలా ప్రమాదమని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం వాహనాలు నడుపు సమయంలో సీట్ బెల్ట్, హెల్మెంట్ ముఖ్యపాత్ర వహిస్తాయన్నారు. అతివేగం చాలా ప్రమాదకరమని వాహనంలో వెళ్ళు సమయంలో కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణం సాగించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రమాదాలు జరుగు ప్రాంతాలను తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా జాతీయ రహదారి లో ఆయా బ్లాక్ స్పాట్లను అభివృద్ధి చేయడానికి మరియు మరల ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలను శాఖ అధికారులకు తెలియజేశారు. అనంతరం తాడిపత్రి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, రాజగోపాల్, డ్రైవర్ల, ట్రాన్స్పోర్టర్లతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ ప్రతినిధులు అడ్మిన్ హెడ్ అంజన్ ప్రకాష్, లాజిస్టిక్ హెడ్ చంద్రకాంత్ కంపెనీ డాక్టర్లు పాల్గన్నారు.

## మంత్రి సవితమ్మకు సన్మానం



తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్ర బీసీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను గురువారం జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మైనారిటీ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య, మానవ హక్కుల పరిరక్షణ జిల్లా కార్యదర్శి కోటకొండ కిష్టప్పలు కలిశారు. ఈ సందర్భంగా నే మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, దృశ్యాలువలతో సన్మానించారు. అనంతరం పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ గొల్లపల్లి నాగేంద్ర సభ్యులు లక్ష్మీనారాయణ, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వేగ నియంత్రణ గేట్లు ప్రారంభం




కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలోని కదిరి రూరల్ అప్డేట్ పోలీస్ స్టేషన్ వద్ద గురువారం సిఐ నిరంజన్ రెడ్డి వేగ నియంత్రణ గెట్ లను ప్రారంభించారు. కదిరి రూరల్ పరిధిలోని జాతీయ రహదారిపై గ్రామాల వద్ద వాహన రాకపోకలు వేగ నియంత్రణ పాటించేలా వీటిని ఏర్పాటు చేయాలని కదిరి బ్రాంచ్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ వారు అందించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వాహనదారులు ఈ గేట్లు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో వాహనాన్ని పరిమిత వేగంతో నడపాలని సూచించారు. వేగ నియంత్రణ గేట్లు అందజేసిన ఆ సంస్థ ప్రతినిధులను సీఐ అభినందించారు.

## గణతంత్ర దినోత్సవంకోసం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పోలీస్ సిబ్బంది

హిందూపురం మేజర్ న్యూస్:- గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరగనున్న పరేడ్ నకు హిందూపురం లోనీ పలు పాఠశాలల, కళాశాలల నుండి ఎన్ సి సి, గురుకుల, స్కౌట్స్ విద్యార్థులు 128 మంది పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంసిద్ధం అవుతున్న వారికి హెడ్ కానిస్టేబుల్ లు బొమ్మన ప్రసాద్, ఇక్బాల్ లు ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు హిందూపురంలోని డివిడిబియస్ చిన్మయ విద్యాలయ క్రీడా మైదానంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.



## ఎల్ఐసిలో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి

### - జి .రాము యూనియన్ ప్రధాన కార్యదర్శి

తాడిపత్రి మేజర్ న్యూస్: ఎల్ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకే భర్తీ చేయని 2,700 మంది అసిస్టెంట్ల ఖాళీగా ఉన్నాయని, క్లాస్ 4 నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని లిఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి ప్రధాన కార్యదర్శి జి.రాము లి డిమాండ్ చేశారు. లిబ్రాంచ్ అధ్యక్షుడు పి సురేష్ ఆధ్వర్యంలోలి దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో లిరాము మాట్లాడుతూలి గత రెండు సంవత్సరాల్లోనే, 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది రిటైర్ అవుతారని అన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3,4 కేడర్లలో తక్షణమే రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం, తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకైనా సిద్ధమని అన్నారు.